ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని డాక్టర్ శరణ్యా కోరారు. వేముల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయములో డెంగ్యూ నివారణ మాసోత్సవం సందర్భంగా విద్యార్థులకు వైద్యాధికారి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి తగు బహుమతుల ప్రదానం చేశారు. వ్యాస రచన పోటీలల్లో మొదటి బహుమతి పి.వాసవి రెండవ బహుమతి టి.సంధ్య, మూడవ బహుమతి సి.అశ్వితకు అందజేశారు. డాక్టర్ శరణ్యా మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి కారక దోమ ఏడిస్ ఈజిప్ట్ లేక టైగర్ దోమ కుట్టడం ద్వారా వ్యాపిస్తుందన్నారు. మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, జ్వరాలు వచ్చినట్లు అయితే వెంటనే రక్త పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఇంటి మురికి కాలువలో చెత్తాచెదారం వేయకూడదన్నారు. మురికి నీరు ఎప్పుడు పారినట్లు చూడాలన్నారు. కొళాయిల లీకేజి లేకుండా చూడాలని లేకపోయినచో నీరు నిలిచి దోమల ఉత్పత్తి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడాలన్నారు. కార్యక్రమములో సి.హెచ్.ఓ.రెడ్డమ్మ ఆరోగ్య కార్యకర్తలు అశ్వనీ,గోపాల్, శారదమ్మ ,శివ పార్వతి పాల్గొన్నారు.

జగన్ పాలనలో సీమ రైతులకు తీరని ద్రోహం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాయలసీమలో ప్రాజెక్టులను పూర్తి చెయ్యలేక వైఎస్ జగన్ సీమ రైతులకు తీరని ద్రోహం చేశారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. గాయత్రి టవర్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో ప్రాజెక్టులను 75% పూర్తి చేశామని, నాలుగేళ్ల వైకాపా పాలనలో మిగిలిన 25% పూర్తి చెయ్యలేక పోయారని, ప్రాజెక్టులపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపారు. ఆనాడు నీరు, ప్రగతికి 2,8000 కోట్లు ఖర్చు చేయబట్టే, ఈనాడు భూగర్భ జలాలు నిండుగ ఉండి, త్రాగునీటికి కొదవ లేదన్నారు. కేవలం 100 కోట్లు ఖర్చు చేసి ఉంటే హంద్రీనీవా పూర్తి అయ్యి రాయచోటి ప్రాంతాలు సస్యశ్యామలం అయ్యే వని చెప్పారు. జిఎన్ఎస్ఎస్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందన్నారు. పులివెందుల పైడిపాలెంలో నీరు ఉన్న ఇరిగేషన్ పనులు చెయ్యక రైతులకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి అన్నారు. 2014- 19 దేశం హయాంలో ప్రాజెక్టులకు 12, 500 కోట్లు ఖర్చు చేసిందని, వైకాపా ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో కేవలం 2011 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని వ్యత్యాసాన్ని ఎత్తిచూపారు. అన్నమయ్య ప్రాజెక్టు తెగితే 60 మంది జల సమాధి అయ్యారని, వారి కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి సహాయం అందించామని గుర్తు చేశారు. జిల్లా వాసిగా 12 వేల జీవోలు ఇచ్చిన జగన్ తిరిగి ఆయనే రద్దు చేశారని అన్నారు. గండికోట నిర్వాసితులకు జీవోల పరిహారం ఏదని ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామన్నారు.ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు రేపు నెల 3న కడపకు విచ్చేస్తారని తెలిపారు.

మహిళలకు వరం మహాశక్తి పథకాలు....

విశాలాంధ్ర-బి.కొత్తకోట: తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు మహిళా పక్షపాతిగా మహిళల కోసం ప్రవేశ పెట్టిన మహాశక్తి పథకం మహిళలకు ఓ వరం లాంటిదని తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్. ఎం .పర్వీన్ తాజ్ అన్నారు. శుక్రవారం తంబళ్ళపల్లి నియోజక వర్గం లోని బి. కొత్తకోట మండలం గట్టు గ్రామంలో మహాశక్తి అనే కార్యక్రమం జెండా ఊపి ప్రారంభించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ ,అచ్చం నాయుడు ఆదేశాల మేరకు ఈ నాలుగు సంవత్సరాల పరిపాలనపై ప్రజలు తమ మహిళలు యొక్క కష్టాలను ప్రత్యక్షంగా చూసి పరోక్షంగా తెలుసుకుని మహానాడులో మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కుడుం శ్రీనివాసులు, నారాయణస్వామి రెడ్డి, మొటుకు శివ, కనకంటి ప్రసాద్, గంజి మోహన్, ఆనంద రెడ్డి, పాలగిరి సిద్ధ, రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షమివుల్లా,మైనారిటీ నాయకులు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం భగ్నం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యం కాదన్న కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను సీపీఐ నాయకులు దగ్దం చేస్తుండటంతో పోలీసులు అడ్డుకొని భగ్నం చేశారు. కేంద్ర బీజేపీ మంత్రి నిత్యానంద రాయ్ పార్లమెంట్ సమావేశాల్లో కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుచేయమని చెప్పడంతో సీపీఐ జిల్లా సమితి పిలుపులో భాగంగా స్థానిక సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బ రాయుడు ఆధ్వర్యంలో పుట్టపర్తి సర్కిల్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ 2007లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బ్రాహ్మణీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు వేలాది ఎకరాలు కేటాయించారని వాటిని గాలి జనార్ధన్ రెడ్డి ఆ భూములను తనఖా పెట్టి వేల కోట్లు అర్జించాడన్నారు. ఈ కేసులో జైలుకు కూడ వెళ్లారన్నారు. రాష్ట్ర విభజన ప్రక్రియలో కూడ కాంగ్రెస్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ తనకు 23మంది ఎంపీలు ఇవ్వండి కేంద్రం మెడలు వంచు తానని చెప్పి నేడు పార్లమెంట్‌లో బీజేపీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయం అంటే వైసీపీ ఎంపీలు మౌనంగా ఉండటం సరైందికా దన్నారు. వైసీపీ ప్రభుత్వం మోడి కాళ్లకు దాసోహం అవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తనపై గల కేసుల నుంచి తనకు తాను కాపాడు కోవడానికి రాయలసీమ వాసులను వంచిస్తున్నారన్నారు. బీజేపీ చేస్తున్న తీరును ఖండిస్తూ పరిశ్రమల శాఖ మంత్రి నిత్యానందరాయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయగా పోలీసులు అడ్డుకొని భగ్నం చేశారు. ఈ కార్యక్రమంలోషరీఫ్, సమితి సభ్యులు వై. హరి, యేసోబు, మచ్చాశ్రీను, రవిచంద్ర, ప్రమీళ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

విశాలాంధ్ర-సుండుపల్లె : మండలములోని అం బేద్కర్ విగ్రహానికి మణి పూర్ ఘటనపై ఎమ్మార్పీ ఎస్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మణిపూర్ ఘటనపై భారత రాజ్యాంగం సమాన హక్కులను కొంతమంది అపహాస్యం చేస్తున్నారని స్త్రీ మూర్తిని దేవతగా భావించే మనదేశంలో నగ్నంగా ఊరేగింపు చేయడం అత్యంత బాధాకరం మరియు శోచనీయమని మనకు స్వతంత్రం సిద్ధించి నాలుగు సంవత్సరములు కావస్తున్నాను స్త్రీలకు సమానత్వం స్వేచ్ఛ ఇస్తున్నామని చెప్పే ఈ రాజకీయ పార్టీలు ఈ సంఘటనపై సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జి. నాగలేష్ మాదిగ, ఎమ్మెస్ పి. నాగరాజు, నాగ మహేష్, జి.మురళి నాయక్, నాగేశ్వర మాదిగ పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు డీఏ బకాయిలను చెల్లించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు కరువు భత్యం డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శుక్రవారం పట్టణంలోని కోర్టు ఎదురుగా ఉన్న ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఏపీటీఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం మూడు డీఏలను ప్రకటించగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేవలం ఒక్క డీఏను మాత్రమే ప్రకటించిందన్నారు. మిగిలిన రెండు డీఉలను కూడ ప్రకటించాలని డిమాండ్‌చేశారు. 2018 నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావలసిన కరువుభత్యం బకాయిలును చెల్లించలేదన్నారు. 11వ పీఆర్‌సీ బకాయిలను విడదల వారీగా కాకుండా వెంటనే చెల్లించాలన్నారు. అధికారం చేపట్టిన వారం రోజుల్లో సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తామన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 4సంవత్సరాలు గడిచిన ఇంతవరకు సీపీఎస్ విధానం రద్దు గురించి ఒక్క మాట మాట్లాడటం లేదన్నారు. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించడం మినహా వేరే ప్రత్యామ్నాయ విధానాన్ని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఉద్యోగులు తాము దాచుకున్న పీఎఫ్, ఎపిజియల్ఐ మొత్తాల ఋణాల కోసం ధరఖాస్తు చేస్తే నెలల తరబడి చెల్లించకుండా జాప్యం చేస్తున్నారన్నారు. విద్యాహక్కు చట్టం మేరకు ప్రతి ప్రాధమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. టీచర్లకు భోధనేతర పనులనుంచి తప్పించాలన్నారు. ప్రతి నెల 1వ తేదినే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు వేతనాలను చెల్లించాలన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులను మంజూరు చేయాలని, మున్సిల్ ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. గురుకుల పాఠశాలలు, మోడల్‌స్కూల్స్, కెజిబివిలలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రఆడిట్ కమిటి సభ్యుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శులు రమేష్‌రెడ్డి, మునివర్ధన్‌కుమార్, జిల్లా కౌన్సిలర్లు చంద్రశేఖర్, రామచంద్రారెడ్డి, గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ఆధ్వర్యంలో వికలాంగుల అవేర్నెస్ ప్రోగ్రాం....

విశాలాంధ్ర -మదనపల్లి :మదనపల్లె మండలం కోళ్ళ బైలు పంచాయతీ వెలుగు సంస్థ సౌజన్యంతో భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ మరియు సిప్పడా వారి సహకారంతో అన్నమయ్య జిల్లా వికలాంగులు ,వయోవృద్దులు మరియు ట్రాన్స్ జండెర్ల్ సంక్షేమ శాఖ వారి సహకారంతో అవేర్నెస్ జనరేషన్ ప్రోగ్రామ్ ఆన్ %రాజెఐ% యాక్ట్, 2016 ,కార్యక్రమంను స్థానిక అక్షయ ఫ్యామిలీ రెస్టారెంట్ గార్డెను నిర్వహించారు. అవేర్ నెస్ జనరేషన్ ప్రోగ్రామ్ ఆర్ పి డబ్ల్యు డీ యాక్ట్ 2016 కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా సెక్షన్ ఆఫీసర్ శివ శంకర్ (న్యూఢిల్లీ) , వికలాంగులు, వయో వృద్దులు మరియు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ కడప మరియు అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ మదనపల్లె ప్రభాకర్ రెడ్డి , కృష్ణప్ప బసినికొండ వెస్ట్ హెడ్ మాస్టర్ గురుప్రసాద్ , ఎంఇఓ-2 ఆంజనేయులు , వెలుగు ప్రెసిడెంట్ రమణ రావు వెలుగు ట్రెజరర్ రఘునాథ రెడ్డి , వెలుగు సెక్రటరీ శ్రీ ఉదయ్ మోహన్ వెలుగు సిబ్బందైన ఎం.స్వీటీ వేదిక మీదకు ఆహ్వానించి పుష్పగుచ్చాలు అందజేసి ,విచ్చేసిన ప్రముఖులు నిమ్మనపల్లె సివిల్ అసిస్టెంట్ సర్జన్ %ణతీ%. దీక్షిత బొమ్మనచెరువు సివిల్ సర్జన్ ఫర్హాన్‌ఖాన్,ఏరియా హాస్పిటల్ ఫీజియోథెరపిస్ట్ కే.మురళి, సుజాత , విచేసినటువంటి తదితర స్వచ్ఛంధ సంస్థలకు శుభాకాంక్షలు తెలిపారు. రిసోర్స్ పర్సన్ స్పందన్ అందబధిరత్వం గురించి పేపర్ ప్రెసెంటేషన్ చాలా అద్భుతంగా వివరించారు. డివైఈవో కృష్ణప్ప , బసినికొండ వెస్ట్ హెడ్ మాస్టర్ గురుప్రసాద్ వెలుగు సంస్థ చేస్తున్నటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమస్త సిబ్బంది వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడదాం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కలిసి పాటుపడాలని తమిళ నాడు అరుణాచల యమలింగ సమీపాన వెలసిన పంచలింగేశ్వర పీఠాధిపతి రుద్రాక్ష స్వామీజీ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం గంగమ్మ తల్లి దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ సామల నర్సింహారెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, ఆలయ అర్చకులు సెల్లు సురేంద్ర యాదవ్ రెడ్డి, శేఖర్లు స్వాముల వారిని పూర్ణకుం భాభిషేకంతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లి ప్రవచనాలు అమ్మవారి గురించి వివరించారు. అమ్మవారు చాలా మహిమ గల తల్లి అని పీఠాధిపతుల్లో శక్తి స్వరూపునిఅని అమ్మవారు ధర్మాన్ని కాపాడతారని, అధర్మం పలికి శిక్ష అనుభవిస్తారని అమ్మవారిని ఆరాధిస్తే మంచి ఫలితాలు పొందుతారని ఆయన తెలియజేశారు. అనంతరం అరుణాచలం ఈశ్వర స్వామి గురించి వివరించారు. అరుణాచలానికి వచ్చి గిరి ప్రదర్శన చేస్తే భక్తులకు రుద్రాక్ష స్వామీజీ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నెలరోజుల తర్వాత గంగమ్మ దేవత సన్నిధి నుంచి ప్రతి పల్లెకు ఇంటింటికి వెళ్లి హిందూ ధర్మ పరిరక్షణ గురించి సాయిదానం చిత్రపటం, రుద్రాక్ష ప్రతి ఇంటికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సేవా సమితి మల్లికార్జున, రామచంద్ర, సుధీర్ బాబు, ఆంజనేయులు,భక్తులు పాల్గొన్నారు.

జోన్-పరిధిలో పలు క్యాడర్లలకు కౌన్సిలింగ్

జూమ్ కాన్ఫరెన్స్‌లో రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్

విశాలాంధ్ర-కడప : కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో ఎంపిహెచ్ఎస్ మరియు గ్రేడ్-1 ఫార్మసిస్టలకు కౌన్సె లింగ్ నిర్వహించారు. ఆర్డీ కార్యాలయంలో కౌన్సెలింగ్ జరిగిందని కార్యాల య ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి శుక్రవారం 'విశాలాంధ్ర'తో మాట్లాడుతూ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కౌన్సెలింగ్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్‌కుమార్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించారని తెలిపారు. 15 మంది మల్టిపర్పస్ హెల్త్ పర్పస్ హెల్త్ సర్వీస్ (ఎంపిహెచ్ఎస్)ల నుండి 11 మంది మల్టి పర్పస్ హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఎంపి హెచ్ఈఓ) లుగా పదోన్నతి పొందారన్నారు. నలుగురు పదోన్నతి వద్దన్నారు. ఒక గ్రేడ్-1 ఫార్మసిస్ట్ నుంచి ఫార్మసీ సూపర్‌వైజర్‌గా అనంతపురం జిజిహెచ్‌కి పదోన్నతి పొందారన్నారు. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధిలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్లు గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు అతావుల్లా, బత్తినయ్య, ఓ.కరుణాకర్, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - చెన్నూరు : మండలం లోని చెన్నూరు, కొండపేట గ్రామాల లో వరి మరియు చీని నిమ్మ పంటలను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త యస్. రామలక్ష్మి దేవి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్త డా.యస్.మానస పరిశీలించారు. పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ వరిలో ప్రస్తుతం కొన్ని చోట్ల నాట్లు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల నాట్లు పూర్తి అయ్యాయి. వరి నాట్లు నాటే టప్పుడు ప్రతి 2 మీటర్ల నాటుకు 20 సెం.మీ కాలి బాటలు తీసుకోవాలన్నారు. వరిలో ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం గురించి వివరించారు. వరిలో జింకు లోపం ఎక్కువగా కనిపిస్తుంది. పై నుండి మూడు లేదా 4 ఆకుల్లో మధ్య ఈనె పాలి పోతుంది. మొక్కలు గిడసబారి దుబ్బు చేయవు. నత్రజని ఎరువులు వేసినప్పటికీ పైరు పచ్చబడదు. ఈ జింకు లోప లక్షణాలు కనిపించిన వెంటనే లీటరు నీటికి 2 గ్రాముల జింకు సల్ఫేట్ మరియు 5 గ్రాముల యూరియా చొప్పున కలిపి 5 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారి చేసుకోవాలన్నారు. చీని నిమ్మలో సూక్ష్మ ధాతు లోపాలు ముఖ్యంగా జింకు, మెగ్నీషియం, ఇనుము ధాతు లోపాలు ఉన్నట్లు గమనించడం జరిగింది. ఇందుకు గాను సూక్ష్మ పోషకాల మిశ్రమం 10 గ్రాములు ఒక లీటరుకు కలిపి పిచికారి చేయవలసిందిగా సూచించారు. రసం పీల్చు పురుగులు ఆశించిన మొక్కలకు వేప నూనె 3 మి.లీ మరియు ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీదేవి, ఆర్.బి.కె సిబ్బంది బ్లెస్సి వినూత, చరణ్ కుమార్ రెడ్డి, రామకృష్ణ, రైతులు కూడా పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి భూవిజ్ఞానశాస్త్ర పరిశోధనలు కీలకం

విశాలాంధ్ర-కడప వైవీయూ : భూవిజ్ఞాన శాస్త్ర పరిశోధనలు దేశాభివృద్ధికి కీలమైనవని, తద్వార ఆర్థిక పరిపుష్టి, ఉద్యోగ భద్రత, వాతావరణ సమతుల్యత మంటి ముఖ్యమైన విభాగాలను సమన్వయించుకోవటం సాధ్యమని హైదరాబాద్, జాతీయ భూ భౌతిక పరిశోధనా సంస్థ ప్రముఖ భూగర్భశాస్త్రవేత్త డా. శ్రీనివాస శర్మ, అన్నారు. యోగివేమన విశ్వవిద్యాల యం భూ విజ్ఞాన శాఖ సహ ఆచార్యులు డాక్టర్ ఎస్. శ్రీనివాస గౌడ్ ఆధ్వర్యంలో శాస్త్రీయ ఉపన్యాసం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భం గా డాక్టర్ శ్రీనివాస శర్మ మాట్లాడుతూ భూవిజ్ఞాన శాస్త్ర ములో పరిశోధనలు విస్తృతంగా జరగాలని పిలుపిచ్చారు. బంగారు ఖనీకరణ దాని వయస్సు వంటి నిర్దిష్టమైన అంశాలపై తులనాత్మక పరిశోధనలు చేయడం ద్వారా బంగారు నిక్షేపాల ఆవిష్కరణలకు విశేష ఆధరణ లభిస్తుందన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం భూగర్భ శాస్త్ర విద్యార్థులు అంది పుచ్చుకోవాలన్నారు. పరిశోధనా రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు పీహెచ్డీ విద్యార్థులకు పరిశోధనలలో దశ దిశలను వివరించారు. భూగర్భ బంగారు నిక్షేపాలపై కీలకోపన్యాసం చేశారు. భూగర్భంలో లభించే నిక్షేపాలపై శాస్త్రీయ ఉపన్యాసం ఇచ్చేందుకు వచ్చిన శ్రీనివాస శర్మను ఉపకులపతి ఆచారి చింత సుధాకర్, ప్రధాన ఆచార్యులు ఎస్.రఘునాథరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో భూగర్భ శాస్త్ర శాఖ విభాగాధిపతి ఆచార్య రఘుబాబు, ఆచార్య సుదర్శనరాజు, ఆచార్య సునీత, ఆచార్య జయరాజు సహ ఆచార్యులు డా.ఎస్.ఎస్. శ్రీనివాస గౌడ్, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

మహాశక్తి చైతన్యరథాన్ని ప్రారంభించిన 'భూపేష్'

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలం పొన్న తోట గ్రామంలో మహాశక్తి కార్యక్రమంలో భాగంగా మహాశక్తి చైతన్య రథాన్ని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మహానాడులో మినీ మేనిఫెస్టోను చంద్రబాబు విడుదల చేయడం జరిగింది. ఈ మేనిఫెస్టో లో మహిళలకు పెద్దపీత వేయడం జరిగింది. తల్లికి వందనం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఒక్కొక్కరికి ఏడాదికి 15000 రూపాయలు అందిస్తామన్నారు. ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మహిళలకు నెలకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. దీపం పథకం ద్వారా ప్రతి ఇంటికి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగింది. పేదలను సంపన్నులను చేయడమే చంద్రబాబు ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ పథకాలకు నిబంధనలు లేవు వివక్ష లేదు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రమణారెడ్డి, శ్రీనివాసులు, ఇంది రమ్మ, పద్మజ, మల్లికార్జున,భాగ్యమ్మ, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములకు రక్షణ ఏదీ?

గాలివీడులో దర్జాగా భూ ఆక్రమణలు- ఓ రెవెన్యూ అధికారి కనుసన్నల్లోనే మొత్తం వ్యవహారం

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని గాలివీడు పట్టణ శివారు ప్రాంతా ల్లో కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారులకు అడ్డాగా మారి పోయింది. గుర్రాలమిట్ట వద్ద సర్వే నంబర్ 2286 లో గల 70 సెంట్ల ప్రభుత్వ భూమిని కొందరు స్థానికులు ఆక్రమించారు.అందులో దర్జాగా రేకుల షెడ్డు,పండ్ల మొక్కలు పెంపకంతో చుట్టూ హద్దులను ఏర్పాటు చేసుకున్నారు. కొందరు స్థానికులు సీఎంఓ కార్యాలయానికి పిర్యాదు చెయ్యడంతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం గురువారం రాత్రి జేసీబీ సాయంతో రేకుల షెడ్డు,మొక్కలను తొలగించారు.అయితే ఓ రెవెన్యూ అధికారి కనుసన్నల్లోనే ఈ వ్యవహారం అంతా సాగినట్లుగా పిర్యాదులో పేర్కొనడం కొసమెరుపు.గాలివీడు పట్టణ పరిసర ప్రాంతాల్లో మూర 3 నుంచి 4 లక్షల వరకు ధర పలుకుతుండటంతో ఆక్రమణదారులు ప్రభుత్వ భూములే లక్ష్యంగా వాగులు, వంకలు,గుట్టలు,చెరువులను ఆక్రమించి విక్రయిస్తున్నారు. ఇదే క్రమంలోనే గుర్రాలమిట్టను జేసీబీ యంత్రాలతో తవ్వి విలువైన భూములను ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలకు తెగబ గుతున్నారు.ఇంతా జరుగుతున్నా రెవెన్యూ యంత్రాంగం మాత్రం తూతూ మంత్రంగా చేపట్టిన మొక్కుబడి చర్యలతో ఆక్రమణలకు అడ్డుకట్ట వెయ్యలేకపో తున్నారు. మరోవైపు తాసిల్దార్ కార్యాలయంలోని ఒక అధికారే ప్లాటుకు రూ.50 వేల వరకు ధరలు నిర్ణయించి అక్రమం గా అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారని చుట్టు ప్రక్కల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం భూ కబ్జాదారులపై దృష్టి సారించి ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులను,రక్షణ కంచెను ఏర్పాటు చెయ్యాలని,అక్రమాలకు పాల్పడుతున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రావణమాసోత్సవాల నిర్వహణకు టీటీడీ ఈవో హామీ

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం మారెళ్ళ మడక పంచాయతీ పరిధిలోని గండి క్షేత్రంలో నిర్వహించనున్న శ్రావణమాస ఉత్సవాలపై టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్పందించి ఆ మేరకు హామీనిచ్చినట్లు ఏవో ముకుంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగను 17 నుండి సెప్టెంబరు 15వ తేదీ వరకు క్షేత్రంలో జరిగే శ్రావణ మాసం ఉత్సవాలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించుటకు తిరుమల తిరుపతి దేవస్థానముల ఖర్చుతో షెడ్లు, స్టేజి, మొబైల్ టాయిలెట్స్ మరియు 70 మంది పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయవలసిందిగా తిరుపతి పరిపాలన భవనంలో శుక్రవారం టీటీడీ ఈవో ధర్మారెడ్డిని కోరామన్నారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గం లోని ఈ క్షేత్రమునకు శ్రావణమాసం సందర్భంగా లక్షలాదిమంది భక్తులు వస్తారని, పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలియజేశామన్నారు. ఇందుకు స్పందించిన టీటీడీ ఈవో సంబంధిత అధికారులను పిలిపించి సత్వర ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

చాలా ఏళ్ల సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-నందలూరు :: చాలా సంవత్సరాలుగా నెలకొన్న సమస్యకు పరిష్కారం లభించింది. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని ప్రధాన రహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లు ప్రజలకు అంగన్వాడి పాఠశాల విద్యార్థు లకు సమస్యగా మారాయి. ఈ ప్రాంతంలో అంగన్వాడి పాఠశాల ఉండడం, సమీపంలోనే విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లు ఏర్పాటు చేసారు. అప్పటినుండి ఈ ట్రాన్స్ఫర్మర్లు ప్రమాదకరంగా మారాయి. ఎంత విషయాన్ని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్జంబు సూర్య నారాయణ ఎంపీపీ మేధఅ విజయభాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు సమస్యను వివరించారు. స్పందించిన అధికారులు కాంట్రాక్టర్ అందనంత ఎత్తులో దిమ్మెలు కట్టి, కింద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లను పైన ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లను శుక్రవారం ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ జంబు సూర్యనారాయణలు పూజలు నిర్వహించి ప్రారంభించారు. దీంతో ఆ ప్రాంత వాసులు విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ బాలసుబ్రమణ్యం, కాంట్రాక్టర్ రమణ. వైకాపా నాయకులు నాగేంద్ర, లక్ష్మి నరసయ్య, గుణ యాదవ్, మోహన్ రెడ్డి, తుమ్మది శివకుమార్, శివ, నరసింహులు, రాజశేఖర్ రెడ్డి. లైన్మెన్ రాజా సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని ముస్లింల ప్రార్థనలు

విశాలాంధ్ర-పీలేరు: మూడు నెలలుగా మారణకాం డలతో మండిపోతున్న మణిపూర్ లో శాంతిని ప్రసాదించు అల్లాహ్ అంటూ వాల్మీకిపురంలోని జామియా మసీదు వద్ద శుక్రవారం ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ముస్లింలు మసీదు వెలుపల నిలబడి మణిపూర్ లో నెలకొన్న అశాంతి పట్ల విచారం వ్యక్తం చేశారు. మాటలలో కూడా చెప్పలేని విధంగా అక్కడి మహిళలపై జరిగిన దాష్టీకాలు, క్రౌర్య చర్యలు మానవత్వాన్ని మంటగలిపాయని, రెండు జాతుల మధ్య నెలకొన్న గొడవలు సమాజంలో మారణకాండను ప్రేరేపించడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ సంఘటన మణిపూర్ లో నెలకొన్న హింసాత్మక పరిస్థితులకు అద్దం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు బాధిత ఎమ్మెల్యే కుటుంబం తిరిగి మణిపూర్‌కు వెళ్లడానికి భయపడు తోందంటే హింస ఎంతటి తీవ్ర స్థాయిలో ఉందో అర్థమవు తోందన్నారు. మణిపూర్ లో సాధారమైన శాంతి పరిస్థితిను నెల కొల్పాలని ప్రార్థన సందర్భంగా ముస్లింలు అల్లాహ్ ను వేడుకున్నా రు. జామియా మసీదు ఇమామ్ ముఫ్తీ రియాజ్ సాహెబ్ ప్రార్థన చేయగా , రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, ఉపముతవల్లి జవాద్ హుస్సేన్ సాహెబ్, మండల కో ఆప్షన్స్ సభ్యుడు మహబూబ్ బాషా, మైనారిటీ నాయకులు, పాల్గొన్నారు.

ఐక్యంగా ఉందాం... అభివృద్ధి సాధిద్దాం

విశాలాంధ్ర-సుండుపల్లి : పాల ఏకరులు అందరం ఐక్యంగా ఉండి అన్ని రంగాలలో అభివృద్ధి సాధిద్దామని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారక సమితి రాష్ట్ర కన్వీనర్ గురుగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) పేర్కొన్నారు. శివప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం రాజంపేట నియోజకవర్గం లోని సుండుపల్లి మండలం కొటికేఎండ్లపల్లి నందు పాలఏకరుల ఐక్యత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పాల ఏకరుల విద్య ఉద్యోగ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిందన్నారు. అంతేకాక సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో తగిన ప్రాధాన్యత కల్పించిందన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ నాయకులు మన కులస్తుల మధ్య గొడవలు సృష్టించి మనలోని ఐక్యతను దెబ్బతీస్తున్నారని అన్నారు . మనలోనే మనకు గొడవ లు సృష్టించి రాజకీయ లబ్ది పొందుతున్నారన్నారు. ఈ విషయా న్ని మన కుల పెద్దలు గ్రహించి మన ఐక్యతకు కృషి చేయాల న్నారు. మన కుల అభివృద్ధికి తోడ్పాటు అందించిన తెలుగుదేశం పార్టీకి మనందరం అండగా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండలం మట్లి గ్రామం మాజీ సర్పంచ్ కొల్లు రవి నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం సుబ్బయ్య నాయుడు, అన్నమయ్య జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుల్లగూర రామాంజులు, కోటికే సుబ్బరామప్ప నాయుడు, కోటికే అశోక్ నాయుడు, కోటికే యోగ నాయుడు, కోటికే చలపతి నాయుడు, గురిగింజకుంట శ్రీనివాసులు నాయుడు, టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట నియోజకవర్గ కమిటీ మెంబర్ గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, గురిగింజ కుంట ప్రదీప్ నాయుడు, గోళ్ళ చరణ్ కుమార్ నాయుడు, మెరుగు సుదర్శన్ నాయుడు, శ్రీ కన్నా నాయుడు, రాంప్రసాద్ నాయుడు, నాగేష్, దుగ్గనపల్లి వెంకటరామిరెడ్డి, శ్రీనివాసులు, ఎల్లయ్య, చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



రహదారుల భద్రత.. సామాజిక బాధ్యత: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజల ప్రాణ భద్రత.. మనందరి సామాజిక బాధ్యత అని, ఆ దిశగా జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టేందుకు.. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా మన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోం దన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా భద్రత చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల కడప-తిరుపతి ప్రధాన రహదారిలో చోటు చేసుకున్న భారీ రోడ్డు ప్రమాదం చాలా కుటుంబాల్లో విషాదాన్ని నింపిందని.. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృ తం కాకుండా.. కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. ముఖ్యంగా స్కూల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇప్పటికే అమర్చిన వాటిని నిర్వహణలో వున్నాయో లేదో చూసుకుని.. కనీసం 90 రోజుల బ్యాకప్ స్టోరేజీ ని మెయింటెనెన్స్ చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెం ట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, ఆర్టిఓలు, ట్రాఫిక్ పోలీసు అధికారులు, ఎంవీఐలు, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, డి.సి.హెచ్.ఎస్, మెడికల్ సూపరింటెండెంట్, ఆర్అండ్‌బి, విద్యుత్ శాఖల ఎస్.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హై వేస్ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఇరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎస్.జి.ఓ.ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీలో రెండవ రోజు నిరసన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్‌కేంద్రంలో (ఆర్టీపీపీ) శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు, కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన నిరసన ఉద్యమం ఇక్కడ రెండవ రోజు కూడా కొనసాగింది. ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా తాము ఉద్యమబాట పట్టాల్సి వచ్చిందని వారు గుర్తుచేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలే తప్ప మొండిగా వ్యవహరించరాదని వారు హెచ్చరించారు.

కేతు ఆచూకీ తెలపండి : సీఐ ఈశ్వరయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని రంగసాయిపురం గ్రామానికి చెందిన కేతు మునికుమార్‌రెడ్డి (31) ఆచూకీ తెలపాలని స్థానిక సీఐ ఈశ్వరయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పలు కేసులలో ముద్దాయిగా ఉన్న మునికుమార్‌రెడ్డి గత ఆరేళ్లుగా కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్నాడని సీఐ పేర్కొన్నారు. కమలాపురం మెజిస్టేట్ కోర్టు పలుమార్లు తాఖీదులు జారీ చేసినప్పటికీ మునికుమార్‌రెడ్డి హాజరుకాలేదని ఆయన వివరించారు. ఈ కారణంగా న్యాయస్థానం సదరు వ్యక్తిని ముద్దాయిగా పరిగణించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మునికుమార్ రెడ్డి అరెస్టుకు న్యాయస్థానం ఆదేశించిందన్నారు. సదరు వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
మండల వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని వైకాపా నేతలు చేరేడ్డి చెన్నకేశవ రెడ్డి, మహేశ్వర రెడ్డి లు అన్నారు. శుక్రవారం సాయంత్రం గుంటూరు జిల్లా తాడేపల్లి లోని సి యస్ ఆర్ కల్యాణ మండపంలో కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్ వంటెద్దు రఘునాథరెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైకాపా నేతలు చెన్నకేశవ రెడ్డి, మహేశ్వర రెడ్డిలు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్ర అభివృద్ధిలో దూసుకెళ్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిన ప్రతిపక్ష నేతలు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని సీఎం జగన్ ను కొనియాడారు. అనంతరం చైర్మన్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మండల వైకాపా నేతలు చెరెడ్డి చెన్నకేశవ రెడ్డి, మహేశ్వర రెడ్డి, శివరామిరెడ్డి, యేబు, చంద్రహాసరెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

మహానాయకుల విగ్రహాలకు వెలుగులు: ఎమ్మెల్యే



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసుకున్న మహానాయకుల విగ్రహాలకు ఎల్ఈడి వెలుగులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాచమల్లు వారి రాజన్న భోజనం క్యాంటీన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న సైరా నరసింహా రెడ్డి, బుడ్డా వెంగల్‌రెడ్డి, డా.బీఆర్ అంబేద్కర్, రాజీవ్‌గాంధి విగ్రహం, పుట్టపర్తి నారాయణాచార్యుల విగ్రహం, పొట్టి శ్రీరాములు విగ్రహం, డా.వైఎస్సార్ విగ్రహం, జ్యోతిరావు పూలె విగ్రహం, గాంధీ విగ్రహం, యర్రమునిరెడ్డి విగ్రహం, డా.ప్రసాద్‌రెడ్డి విగ్రహం, సుభాష్‌చంద్రబోస్ విగ్రహం, వాల్మీకి విగ్రహం, పొట్టిపాడు రోడ్డులోని ఎన్టీ రామారావు విగ్రహానికి ఎల్ఈడి వెలుగులు తన సొంత నిధులు ఖర్చు చేసి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు రూ.4లక్షలు ఖర్చు చేసి ప్రస్తుతం 12విగ్రహాలకు ఏర్పాటుచేసి త్వరలో అన్ని విగ్రహాలకు వెలుగులతో నింపుతామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పిట్టాబాలాజి, కమాల్‌బాష, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ సాయికృష్ణ, ఏఈ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన పీర్లపండుగ మహోత్సవాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని గ్రామాలలో ఘనంగా పీర్ల పండుగ మహొత్సవాలు ఘనంగా ప్రారంభంఅయ్యాయి. రాజుపేట, గుండాపురం, సోమిరెడ్డిపల్లె, పలుగురోళ్లపల్లె, రేకులకుంట, వీరబ్రహ్మేంద్రనగర్ గ్రామాలలో ఘనంగా ప్రారంభంఅయ్యాయి. అందులో భాగంగానే ప్రతి రోజు ప్రత్యేకపూజలు కార్యక్రమాలను ప్రారంభమ య్యాయి. గుండాపురంలో పీర్లను ఊరేగింపు కార్యక్రమాన్ని ఉదయం అంగరంగ వైభవంగా కార్యక్రమం చేపట్టారు. కులమతాలకు అతీతంగా గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఆదివారంతో ఉత్సవాలను ముగింపు జరుగుతాయని తెలిపారు.

కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్రానిది అహంకార వైఖరి

బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయలేని వైసీపీ ఎంపీలు తక్షణం రాజీనామా చేయాలి- జిల్లా ప్రజల ఆకాంక్ష కడప ఉక్కు నెరవేరే వరకు పోరాటం- కడప ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళనలో అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాలు

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఆర్థికంగానూ, సాంకేతికంగానూ సాధ్యం కాదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్‌సభలో అహంకారపూరిత ప్రకటన చేస్తే అడగలేని వైసీపీ ఎంపీలు తక్షణం రాజీనామా చేయాలని శుక్రవారం స్థానిక కడప ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన ఆందోళనలో అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, టిడిపి హరి ప్రసాద్, సిపిఎం చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ అలీఖాన్, బిఎస్పీ గురప్ప, ఆమ్ ఆద్మీ పార్టీ డాక్టర్ శ్రీనివాసులు, బీసీ మహాసభ అవ్వారు మల్లికార్జున, ఆర్‌సిపి మక్బూల్‌భాష, జనతాదళ్ సంఘ సేవకులు సలావుద్దీన్, ప్రతాపరెడ్డి, ఎంఆర్ఎఫ్ దస్తగిరి, సిపిఐ నగర కార్యదర్శి ఎన్. వెంకటశివ, ఆర్ఎస్పి ఎస్డిపిఐ నాయకులు మాట్లాడుతూ కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసి గనులు, నీళ్లు, భూములు కేటాయించినప్పటికీ బ్రాహ్మణి యజమాన్యం పరిశ్రమ ఏర్పాటు చేయకుండా కేటాయించిన గనులను కొల్లగొట్టి, నిబంధన లను అతిక్రమించి అడ్డగోలుగా దొరికిపోయి పరిశ్రమ నిర్మాణం ఆగిపోయిందన్నారు. పరిశ్రమకు కేటాయింపులన్నీ రద్దుచేసి ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం జిల్లావ్యాప్తంగా పార్టీలకతీతంగా ప్రజలు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున సాగించిన పోరాటానికి నాటి యూపీఏ ప్రభుత్వం కడప ఉక్కు పరిశ్రమ రాష్ట్ర విభజన చట్టంలో చేర్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విభజన హామీలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కువ పార్లమెంట్ స్థానాలు తనకు ఇస్తే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కడప ఉక్కు పరిశ్రమ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, జాతీయ హోదా కలిగిన పోలవరానికి నిధులు, వెనకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రైల్వే జోను దుగ్గిరాజపట్నం, రెవిన్యూ లోటు భర్తీ, విద్యా వైద్య రంగాల అభివృద్ధి ఈ అవసరమైన నిధుల సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దాటిన విభజన హామీలపై ఏ రోజు నోరెత్తి మాట్లాడలేని చేతగాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడప రెండుకు రెండు పార్లమెంటు పదికి పది అసెంబ్లీ స్థానాలు కట్టబెట్టిన కడప జిల్లా ప్రజల ఆకాంక్ష ఉక్కు పరిశ్రమ స్థాపనకు కేంద్రంపై ఒత్తిడి చేసిన దాఖలాలు లేవన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం, స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టిన జగన్మోహన్ రెడ్డి జిల్లాలో ఓట్లు అడిగే నైతిక హక్కు కోల్పోయాడన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలైన రోడ్డు రైల్వే విమాన సౌకర్యంతో పాటు నీళ్లు కరెంటు 27 వేల ఎకరాల భూములు కలిగి ఉన్నప్పటికీ ఇవేవీ కేంద్ర ప్రభుత్వానికి కనిపించకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.బషీరున్నిసా, కే.సి.బాదుల్లా, సావంత్ సుధాకర్, ఓబయ్య, ఎఐటియుసి మద్దిలేటి, లింగన్న, ఆర్.బాబు, బికేయంయు మల్లికార్జున, ఏఐవైఎఫ్ దస్తగిరి, మైనుద్దీన్, నాగేంద్ర, భాగ్యలక్ష్మి, ఏఐఎస్ఎఫ్ వల్లరాజు, గిరిజన సమాఖ్య శంకర్ నాయక్, బ్రహ్మం, సిపిఎం నాయకులు రామ్మోహన్ రెడ్డి, పాపిరెడ్డి, చంద్రారెడ్డి, డిఎం ఓబులేసు, ఆర్ సి పి ప్రసాదు పాల్గొన్నారు.

టక్కోలులో పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్ధవటం మండలం లోని దేగనవాండ్లపల్లి, టక్కోలు గ్రామాలలో వేరుశనగ మరియు మామిడి తోటలను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త యస్.రామలక్ష్మి దేవి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.యస్.మానస, వంశీ, వి.ఎ.ఎ పరిశీలించారు. మామిడి తోటల్లో మొక్కల ఎదుగుదల సరిగా లేనట్లు గుర్తించారు. భూమిలో అధిక క్షారత్వం వలన ఇలా జరగవచ్చు కాబట్టి భూసార పరీక్షలు విధిగా చేసుకోవాలని, వాటి ఫలితాల ఆధారంగా సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. పచ్చి రొట్ట ఎరువుల వాడకం, సూక్ష్మ పోషక మిశ్రమాల పిచికారి వంటి చర్యలు మొక్కల ఎదుగుదలకు తోడ్పడుతాయి అన్నారు. మామిడిలో మిడ్జ్ ఈగ నియంత్రణకు డైమిథోయేట్ 2 మి.లీ లేదా ఇమిడాక్లోప్రిడ్ ఏ 0.5 మి.లీ ఒక లీటరుకు చొప్పున పిచికారి చేసు కోవాలన్నారు. వేరుశనగలో అక్కడక్కడా ఇనుప ధాతు లోపం గుర్తించారు.దీని సవరణకు ఎకరాకు 1 కిలో అన్నబేది మరియు 200 గ్రాముల నిమ్మ ఉప్పును 200 లీటర్ల నీటిలో కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారి చేసుకోవాలన్నారు.

బిఎల్‌వోల తీరుపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు: టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండల వ్యాప్తంగా నిర్వహించనున్న ఓటరు వెరిఫికేషన్ భాగంగా బిఎల్‌వోలు అనుసరిస్తున్న తీరుపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని టీడీపీ నాయకులు స్పష్టంచేశారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డికి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ నేత మహమ్మద్ దర్బార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవి కుమార్ లు ఓటర్ల జాబితా వెరిఫికేషన్, పోలింగ్ బూత్‌ల మార్పుపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల వెరిఫికేషన్‌కు బిఎల్‌ఓలు రావడం లేదని పిర్యాదు చేసినట్లు తెలిపారు. 10 రోజుల గడిచి పోయిన ఇంత వరకు బిఎల్‌ఓలు ఓటర్ వెరిఫికేషన్ చేయడం లేదని విమర్శించారు. ఫోన్ లు చేసి బిఎల్‌ఓలకు పిలిచిన వారు స్పందించడం లేదని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మాత్రం జూలై 20 నుండి ఆగస్టు 20 లోపల ఓటర్ల పరిశీలన ముగిం చాలని ఆదేశించిన బిఎల్‌ఓలలో మాత్రం చలనం లేదన్నారు. ఎన్నికలలోపు పోలింగ్ బూత్‌లు మార్చాలని తహశీల్దారుకు వినతి పత్రం ఇవ్వడంతో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాలు మార్పు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవి కుమార్, మహమ్మద్ ఇనాయ తుల్లా, డక్కా రమేష్, పోతిరెడ్డి శివ, జబిబుల్లా, గొగుల మల్లికార్జున, గొటూరు నాగభూషణం, మడక శ్రీనివాసులు, పాములూరు చంటి, ఈశ్వరయ్య, వెంకట య్య, వేమా, ఫయాజ్, మహబూబ్ షరీఫ్, వెల్డింగ్ బాష, రమేష్, ఇలియాస్ పాల్గొన్నారు.

సీకేదిన్నె పీహెచ్‌సీని తనిఖీ చేసిన సెంట్రల్ టీం సభ్యులు

విశాలాంధ్ర -కడప కలెక్టరేట్ : స్థానిక సీకే దిన్నె ప్రాథమిక హెల్త్ సెంటర్‌ను ఎన్ క్వాస్ సెంట్రల్ టీం సభ్యులు డాక్టర్ సుకుమార్, డాక్టర్ విద్యావర్ధన్, రమేష్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం వారు పలు రికార్డులు పరిశీలించి, ల్యాబ్ టెక్నీషియన్ రూమును, పేషంట్ గదిని క్షుణ్ణంగా పరిశీలిం చారు. పేద ప్రజలకు వైద్యం ఎలా అందుతుందని అక్కడికి వచ్చిన పేషెంట్లను ఆరా తీశారు. వంద శాతం ప్రసవాలను స్థానిక హెల్త్ సెంటర్ లోనే జరిగేలా చూడాలని డాక్టర్లను ఆదేశించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్ క్వాస్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఒక భరోసా ఇచ్చి ప్రైవేట్ హాస్పిటల్‌కు తగ్గట్టుగా వైద్యం చేయడమే ఎన్ క్వాష్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. స్థానిక ప్రాథమిక హెల్త్ సెంటర్‌తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం, రికార్డు పక్కాగా మెయింటైన్ చేయడం చాలా అద్భుతంగా ఉందని ప్రాథమిక హెల్త్ సెంటర్ డాక్టర్ రాఘవేంద్రను ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సునీత, సిహెచ్ఓ సుకుమార్, సూపర్‌వైజర్స్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

31న మండల స్థాయి అధికారులతో సమావేశం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని మండలస్థాయి అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో 31వ తేదిన జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఉదయం 9గంటలకు నిర్వహించడం జరిగుతుందని మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలిపారు. సమావేశానికి హాజరుకాని వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు.

పందులను గ్రామాలకు దూరంగా తరలించకపోతే కఠిన చర్యలు

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పందులను గ్రామాలకు దూరంగా పందుల యజమానులు తరలించకపోతే కఠిన చర్యలు తప్పవని సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, కార్యదర్శి రామసుబ్బారెడ్డి, పంచాయతీ ఇంచార్జి ముదిరెడ్డి సుబ్బారెడ్డిలు హెచ్చరించారు, శనివారం వారు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, పందుల యజమానులు గ్రామాలలో పందులను విచ్చలవిడిగా వదలడంతో అవి ఇండ్లల్లో, వీధులలో విచ్చలవిడిగా తిరగడం, ఇండ్లల్లో పరిసరాలలో, గలీజు చేస్తుండడంతో ప్రజలు ఎక్కడ రోగాలు ప్రబలు తాయోనని భయాందోళనతో గ్రామపంచాయతీకి అనేకసార్లు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. అంతేకాకుండా పొలాలలో రైతుల కు సంబంధించిన పంటలను ధ్వంసం చేస్తున్నాయని అటు రైతులు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంతో పందుల యజమానులను అటు గ్రామపంచాయతీ అధికారులు, ఇటు స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి అనేక పర్యాయాలు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ వారి పద్ధతులు మార్చుకోక పోవడం, పందులను ఏదేచ్ఛగా ఊరి మీదికి వదలడం జరుగుతుందన్నారు. ఎన్నిసార్లు పందుల యజమానులకు చెప్పినప్పటికీ వారు ఈ విషయంలో జాప్యం చేస్తుండడంతో, బుధవారం, గురువారం లలో లారీని పిలిపించి వేరే ఊరికి తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని వారు తెలియజేశారు. ఈ రెండు, మూడు రోజులలో పందులను ఊరికి దూరంగా తరలించకపోతే, ఇక ఉపేక్షించేది లేదని పందుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గ్రామాలలో ఎక్కడ కూడా పందులు కనిపిస్తే చర్యలు తప్పని వారు హెచ్చరించారు.

సెలవు దినాల్లో బిల్లులు చెల్లించవచ్చు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : శని, ఆదివారాల్లో ప్రభుత్వ సెలవు దినాలు అయినప్పటికీ విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను యధావిధిగా చెల్లించవచ్చునని ట్రాన్స్‌కో ఏఈ సుబ్బారావు తెలిపారు. విద్యుత్ సిబ్బంది స్థానిక ఈఆర్ఓ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అపరాధ రుసుం లేకుండా తమ బిల్లుల మొత్తాలను చెల్లించుకొనే వెసులుబాటు కల్పించామన్నారు.

ఫుడ్ టెక్నాలజీ ద్వారా ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ద్వారా అపార ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్ సర్దార్‌బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్‌టెక్నాలజీలో చేరేందుకు ఆచార ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అడ్మిషన్లకు సంబంధించి దరఖాస్తు వ్యవసాయ విశ్వవిద్యాలయం వెబ్‌సెట్ నుంచి పొందవచ్చన్నారు. ఏపీఈఏపీసీఈటీలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు తమ కళాశాలను వెబ్ ఆప్షన్ ద్వారా ఎంపిక చేసుకోవాలని కోరారు. ఈ కళాశాల కోర్సు అభ్యసించిన విద్యార్థులకు ఆహార అనుబంధ రంగాలల్లో అపార అవకాశాలు ఉన్నాయని, భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ కోర్సు అభ్యసించిన విద్యార్థులకు మెండుగా ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. మంచి వేతనాలతో పాటు సుస్థిరమైన జీవితం లభిస్తుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో ప్రొడక్షన్ క్వాలిటీ కంట్రోలర్ ఆఫీసర్, ప్రభుత్వ రంగంలో ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్లు, పేటెంట్ అధికారులు, ఇతర రాష్ట్ర, కేంద్ర విభాగాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా సొంతంగా పరిశ్రమలు ప్రారంభించుకోవచ్చన్నారు. విద్య పూర్తయిన తర్వాత దేశవిదేశాలల్లో ఎంతో మంది తమ కళాశాల విద్యార్థులు అధ్యాపకులుగా, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలలో వివిధ శాఖలలో స్థిరపడ్డారన్నారు. పులివెందుల ఫుడ్ టెక్నాలజీ కళాశాలలో బిటెక్ నాలుగేళ్ల డిగ్రీ కోర్సు అందుబాటులో ఉందన్నారు. ఇంటర్, టెన్త్-ప్లస్ పూర్తిచేసిన ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు ఏపీఈఏపీసీఈటీలో ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులు తమ కళాశాలను వెబ్ ఆప్షన్ ద్వారా ఎంపిక చేసుకోవాలని ఆయన కోరారు. తమ కళాశాలలో కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు అంతర్జాతీయస్థాయిలో ఎన్నో విశ్వవిద్యాలయాలల్లో ఫెలోషిప్‌నకు ఎంపికైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెలుగు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పంచా యతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. వెలుగులో పనిచేసే సిబ్బంది లక్షల్లో గోల్మాల్ చేసినట్లు నా దృష్టికి వచ్చాయన్నారు. వారి పైన కఠినపరమైన చర్యలు తీసుకొని వారిని విధులను నుంచి తొలగిస్తామని తెలిపారు.

పత్తి రైతును ఆదుకోవాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: ఒక వైపు తెగులు మరోవైపు మబ్బులు రెండు విధాలా దెబ్బ తిన్న పత్తి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఆయన రూరల్, పట్టణ అధ్యక్షులు కెతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, వేముల మండల నాయకుడు మహేంద్రలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఈ దఫా సాగు చేసిన పత్తి రైతును అనుకోని కష్టాలు ఎదురయ్యాయన్నారు. అదును పదును కలిసి రావడంతో రైతులు పత్తిపంట వేశారన్నారు. అప్పుడప్పుడు కురిస వర్షాలకు పత్తి ఏపుగా పెరిగిందన్నారు. పైరు మధ్య స్థితి వచ్చే వరకు పైరు పచ్చగా కళకళలాడిందన్నారు. ఆ తర్వాత ఎరనక్క తెగులు సోకిందన్నారు. తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టినా అవి అదుపులోకి రాలేదని రైతులు తమతో చెప్పినట్టు వారు వెల్లడించారు. ఈ తెగుళ్లు చాలవన్నట్లు మళీ పది రోజుల పాటు ఆకాశం మేఘావృతమై మబ్బులు రావడంతో కాయలు నేలరాలయన్నారు. దీంతో దిగుబడి గణనీయంగా తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. గత ఏడాది క్వింటా రూ.11 నుంచి రూ.14వేల వరకు ధర పలికిందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా రూ.7 వేలు పలుకలేదని వారు వాపపోయారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన పత్తిరైతును ఆదుకోవడంతో పాటు తదిపరి పంటల సాగుకు ప్రత్యామ్నాయం కల్పించాల్సిందిగా వారు కోరారు.

మహొద్యమంగా పంచాయతీరాజ్ ఉద్యమం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పంచాయతీ రాజ్ నిర్వీర్యం పై ఈనెల 31న కలెక్టరేట్ వద్ద తలపెట్టే నిరసన, మహొద్యమంగా మారుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథి రెడ్డి ప్రభు త్వాన్ని హెచ్చరించారు. టిడిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుం దన్నారు. అయితే జగన్ ప్రభుత్వం పంచాయితీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధికి పంచాయితీలకు విడుదల చేసిన కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర నిధులు ఈ ప్రభుత్వం వాడుకుంటుందన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసే ఈ ప్రభుత్వ తీరును అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముని రెడ్డి మాట్లాడుతూ ఈనెల 31న కలెక్టరేట్ వద్ద నిర్వహించే నిరసన కార్య క్రమంలో ఉమ్మడి జిల్లా సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు పాల్గొంటారు అన్నారు. అన్ని పార్టీలు ఈ నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను కాపాడుకునేందుకు నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పాదయాత్రకు సంఘీభావం తెలిపిన లక్ష్మీ రెడ్డి కుటుంబం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ నాయకులు నారా లోకేష్ చేపట్టిన పాద యాత్రకు సంఘీభావం తెలుపుతూ కడప నియోజకవర్గ నాయకులు అలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి నారా లోకేష్ పాదయాత్ర గురువారం నాటికి 167వ రోజు సందర్భంగా ఒంగోలులో కలిసి పాదయాత్రలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కడప నియోజకవర్గ సీనియర్ నాయ కులు లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన ప్రజలు తండోప తండాలుగా పాల్గొనడం జరుగుతుందని తెలిపా రు. నారా లోకేష్‌కు ఎక్కడ చూసినా ప్రజలు హారతులు పడుతూ రోజు రోజుకు జనాదరణ పెరుగుతుందని తెలిపారు. పాదయా త్రలో కులం, మతం, వర్గం, నాయకులతో కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకెళుతున్నారన్నారు. పాదయాత్రలో ప్రతి వర్గాలకు చెందిన ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారి వద్ద నుండి వినతులు స్వీకరిస్తూ వారికి హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఎన్నికలు దగ్గర పడే కొద్ది తెలుగుదేశం పార్టీకి ప్రజలు దగ్గరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్మోహన్ రెడ్డి, జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులతో జగన్ సర్కార్ డ్రామా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జగన్ సర్కార్ కొత్త డ్రామాకు తెరలేపడం దారుణమని కడప నగరంలోని విద్యుత్ భవన్ ఎదుట ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. తమ పనితీరు ఎలా ఉంటుందో అందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఇతర శాఖలతో పోలిస్తే 24 గంటల పాటు తాము ప్రజలకు అందుబాటులో ఉంటూ విదులు నిర్వర్తిం చాల్సి ఉంటుందన్నారు. అలాంటి ఉద్యోగులకు సంబం ధించి సమస్యల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగద న్నారు. పీఆర్సీకి సంబంధించి గత 16 నెలలుగా చర్చలు జరుగు తున్నా నేటికీ కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమైన విషయ మన్నారు. తమ సాధారణ డిమాండ్ల సాధనకు అటు ప్రభుత్వం, ఇటు యాజమాన్యం తక్షణమే స్పందించాలని వారు కోరారు. అలాగే ఈ నెల 31వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూకే బర్న బాస్, జనరల్ సెక్రె టరీ ఎస్.కె చాంద్ బాషా, జిల్లా కన్వీనర్ ఎన్ వి చలపతి, విద్యుత్ ఉద్యోగుల నాయకులు యాకోబ్ శివ భాస్కర్ రఫీ ఫయాజ్ బేగ్, పురుషోత్తం, రమేష్ బాబు, దేవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

సౌమ్యనాథస్వామి సన్నిధిలో న్యాయమూర్తులు

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి వారి దేవస్థానాన్ని శుక్రవారం కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ పీ. ప్రదీప్ కుమార్ మరియు కడప సీనియర్ సివిల్ జడ్జి పి.కవితలు కుటుంబ సమేతంగా సందర్శించారు. నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్, కే.లతా ఆధ్వర్యంలో ఆలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి దర్శనాన్ని కల్పించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ విశిష్టత గురించి వివరించారు. అనంతరం ఆలయ మర్యాదలతో, శాలువా, పూలమాలతో సత్కరించారు.

కృష్ణారెడ్డికి మాజీ ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-రామాపురం : మండలం నల్లగుట్టపల్లె పంచాయతీ బి.రాచపల్లెకు చెందిన మోపురి కృష్ణారెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వెంటనే స్వగృహానికి వెళ్లి కృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలు. అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు శ్రీధర్ రెడ్డి, భక్తవస్తల రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

నూతన ఆర్డీఓకు సత్కారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రాజంపేట రెవెన్యూ డివిజనల్ అధికారిగా శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణారెడ్డిని డివిజన్‌లోనే మొట్ట మొదటి సారిగా రైల్వేకోడూరు తాహశీల్దారు బి.రామ మోహన్, ఆర్ఐ రాజశేఖర్, రాజంపేట ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి గౌరవ వందనం సమర్పించి పుష్పగుచ్ఛం అందజేసి చిరునవ్వుతో అప్యాయంగా పలకరించి శాలువాతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. మీ ప్రోత్సాహమే మా బలం సార్ అని పరిచయం చేసుకున్నారు. దీంతో ఆర్డీఓ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వార్డు మెంబర్ మృతి

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పూలు కుంట గ్రామం రెండవ వార్డ్ మెంబర్ బీమా గీత (45) అనారోగ్యంతో మృతి చెందింది.కుటుంబ సభ్యుల కథ మేరకు వివరాల్లోకి వెళితే మృతిరాలు గీత గత కొంత కాలంగా తీవ్రమైన అనారోగ్యానికి గురైందని ,రాయచోటి, కడప,తిరుపతి పట్టణాలలో చికిత్స చేయించామని అయినప్పటికీ ఆరోగ్యం కుదట పడలేదని తెలిపారు. గురువారం రాత్రి తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందినట్లు పేర్కొన్నారు.ఆమె మృతదేహానికి గ్రామ సర్పంచ్ పార్థసాదిరెడ్డి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతిని తెలియజేశారు.

భర్త, అత్తమామలపై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని చిట్లూరు పంచాయతీ కొండవాండ్ల పల్లెకు చెందిన మోతాదు మౌనిక తన భర్త వి.ఆర్. గణేష్, శ్రీనివాసులు. అత్తలు ప్రతిరోజు ఆమెను వేధిస్తున్నారని శుక్రవారం రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెందిన మౌనికతో శ్రీనివాసపురం కర్ణాటక రాష్ట్రం. శ్రీనివాస్ పురం. బెంగళూరులో కాపురం ఉంటున్న ఏ.ఆర్. గణేష్‌తో 2021 ఆగస్టు 27న గ్రామ పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని, ఆమె భర్తకు కట్నం కింద 15 తులాలు బంగారు, రు.2 లక్షల 50 వేలు నగదును ఇచ్చి వివాహం చేశారని ఫిర్యాదులు తెలిపినట్టు ఆయన తెలిపారు. తన భర్త బెంగళూరులో ఏరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకున్నారని ప్రతిరోజు శారీరకంగా, మానసికంగా, వేధిస్తున్నారని ఫిర్యాదులో తెలిపినట్లు చెప్పారు. ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-నందలూరు : సెప్టెంబరు 09న జరగబోవు జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జూనియర్ సివిల్ జడ్జ్ కె.లతా ఆధ్వర్యంలో న్యాయవాదులతో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించాలని, ఈ జాతీయ లోక్ ఆదాలత్ సంబంధించి ప్రతిరోజు ఫ్రీ లోక్ అదాలత్ సిటింగ్స్ నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు, ఏ.వి. సుబ్రహ్మణ్యం, ఎస్.మహమ్మద్ అలీ, జి.సుబ్బరామయ్య, హెచ్.ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

వీరభద్రాలయంలో రాహుకాల పూజలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు శుక్రవారం రాహుకాల పూజ సందర్భంగా స్థానిక మహిళా భక్తులు భద్రకాళి అమ్మవారికి నిమ్మకాయ దీపాలతో హారతులు ఇచ్చి అర్చకులు శంకరయ్య స్వామి ఆధ్వరంలో రాహుకాల పూజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం పూజలు సమర్పించారు. అర్చక స్వామి తీర్థప్రసాదాలు రాహుకాల భక్తులకి అందజేశారని ఆలయ చైర్మన్ విజయమ్మ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి తెలియజేశారు.

తప్పులు లేని ఓటరు జాబితానే లక్ష్యం కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ జాబితా రూపొందించడం లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ ఆర్డిఓలు, తాసిల్దారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాలులో ఓటర్ జాబితా సవరణ అంశంపై ఆర్డీవోలు, తాసిల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మరియు మండల వారీగా ఉన్న జంక్ మరియు సున్నా డోర్ నెంబర్ ఓట్లు ఎన్ని గుర్తించారు, అందులో ఉన్న ఓటర్ల సంఖ్య ఎంత, ఎన్ని కేసులు పరిశీలించారు, ఎన్నింటిని సరి చేశారు, డోర్ నెంబర్ వారీగా ఫామ్ 8 ఎంతమంది వద్ద తీసుకున్నారు, ఇంకా ఎంత తీసుకోవాల్సి ఉంది తదితర అంశాలపై సమీక్షించారు. అలాగే ఒకే ఇంటిలో పదిమంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న కేసులు, 100 సంవత్సరాలు పైబడిన వారి కేసులు ఎన్ని, పరిశీలించినవి ఎన్ని, ఇంకను పరిశీలించాల్సిన సంఖ్య తదితరాలపై తాసిల్దార్లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ను పక్కాగా పరిశీలన చేయాలి. పోలింగ్ బూత్ వారీగా బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి తప్పనిసరిగా ప్రతి ఓటును పరిశీలించాలి. పోలింగ్ స్టేషన్ వారీగా జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఒక ఇంటిలో ఎన్ని ఓట్లు ఉన్నా ... ప్రతి ఓటు వివరాలను పరిశీలన చేయాలి. ఏదైనా మృతి చెందిన వారు, అక్కడ లేని వారి వివరాలను పక్కాగా నమోదు చేసుకోవాలి. ఒక ఇంటి నుంచి మరో ఇంటికి మరో పోలింగ్ స్టేషన్ పరిధిలోకి మారి ఉంటే ఆ వివరాలను కూడా నిర్దేశిత ఫారంలో పక్కాగా నమోదు చేయాలి. ఒకే ఇంటిలో పదిమంది కంటే ఎక్కువ ఓట్లు ఉన్న వాటిని డోర్ నెంబర్ల వారీగా మరొకసారి క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. ఓట్ల పరిశీలనలో ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా పాటించాలి. క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్స్ను పక్కాగా పరిశీలించాలి. ఫామ్ 8 లో దరఖాస్తుదారు సంతకం తప్పనిసరిగా ఉండాలి. తొలగింపులకు సంబంధించి ఫారం - 7 ఇచ్చినప్పుడు ఫిర్యాదుదారుకు మరియు ఆ కుటుంబానికి రెండు నోటీసులు తప్పనిసరిగా ఇవ్వాలి. ఓటరు జాబితా అంశాలపై వారి వారి పరిధిలో తాసిల్దార్లతో ఆర్డీవోలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆగస్టు 21 లోగా ప్రతి ఇంటిలో ఓట్లను తప్పనిసరిగా వెరిఫై చేసి తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ జాబితాను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, రాయచోటి, మదనపల్లె, రాజంపేట ఆర్డీవోలు రంగస్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మీట్స్ విద్యార్థులు ఎయిరోస్పేస్ ఇండస్ట్రీస్ ఇంటర్ షిప్ ఎంపిక

విశాలాంధ్ర -మదనపల్లి : మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న 6 మంది విద్యార్థులు తమిళనాడు రాష్ట్రం లోని చెన్నై పట్టణం లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, మద్రాస్ స్టార్ట్ అప్ కంపెనీ తుంగ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ కు ఇంటర్న్షిప్‌కు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. డ్రోన్ పరిశోధనలలో విద్యార్థులు 2 నెలల పాటు తుంగ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ లో పనిచేస్తారని ఆయన అన్నారు. మెరిట్ పరంగా ఈ ఇంటర్న్షిప్ లు లభించాయన్నారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాం డంట్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ లక్ష్మణరావు తదితరులు అభినందనలు తెలియజేసారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి

మదనపల్లెలో వీసీకే పార్టీ నిరసన

విశాలాంధ్ర -మదనపల్లి రూరల్: మూడు నెలలుగా మణిపూర్ లో కొనసాగుతున్న ఘోరమైన దారుణాలకు అక్కడి ప్రభుత్వమే కారణమని, కావున వెంటనే మణి పూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ డిమాండ్ చేశారు. మణిపూర్ మహిళల నగ్న ఊరేగింపుపై నిరసన వ్యక్తం చేస్తూ, శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వీసీకే పార్టీ మరియు భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సంయుక్తంగా ఆందోళన చేపట్టాయి. ఈసందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ మణిపూర్ కొండల్లో నిక్షిప్తమై వున్న విలువైన లోహాలు, ఖనిజాలు కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకే మణిపూర్‌లో మంటలు రాజేశారని చెప్పారు. ప్రక్క రాష్ట్రం తెలంగాణ లో ప్రియాంకారెడ్డిపై దారుణం జరిగితే అసెంబ్లీ వేదికగా తీవ్రంగా స్పందించి, ఆమె పేరుతో దిశా చట్టాన్ని తెచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, మణిపూర్ మహిళలపై జరుగుతున్న దారుణాలపైనా ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు కూడా ఇప్పటివరకు మణిపూర్ దారుణాలపై స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈకార్యక్రమంలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్, బాస్ కేంద్ర కమిటీ ప్రతినిధులు పోతబోలు రెడ్డెప్ప, బురుజు లక్ష్మీనారాయణ లతోపాటు వీసీకే మరియు బాస్ నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, రాయల్ సూర్య, సొన్నికంటి రెడ్డెప్ప, ఉత్తన్న, జి.వి. రమణ, సాంబ, శశికుమార్, క్రాంతి, తెట్టు శ్రీనివాసులు, జనార్దన్, రవిశంకర్, నర్సీ, గంగాధర్, చంద్ర, మంజు, రెడ్డిప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన అనంతరం ర్యాలీగా వెళ్లి, సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోకు వినతిపత్రం అందజేశారు. నిరసనాందోళన సందర్భంగా వీసీకే, బాస్ కార్యకర్తలు మోడీకి, బీజేపీ వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు.

నిత్యావసర సరుకులను తూకాలు వేసుకొని తీసుకోవాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : రేషన్‌షాపు డీలర్లు నిత్యావసర సరుకులు గోదాము నుంచి తీసుకెళ్లేట ప్పుడు ప్రతి వస్తువు తూకాలు వేసుకొని తీసుకెళ్లా లని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఉస్మాన్ సాబ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డీలర్లు, ఎండియులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వస్తువు తూకాలు వేసుకొని ఎండియు వాహనం ద్వారా ఇంటి ముందరకి వెళ్లి లబ్ధిదారునికి బియ్యము ఇతర వస్తువులను అందించాలని ఆయన సూచించారు. ఇందులో ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాగరాజు, జాకీర్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర- రామాపురం : రామాపురం మండల ప్రకృతి వ్యసాయం చేసే 15 మంది యస్.సీ రైతులకు శుక్రవారం అన్నమయ్య జిల్లా స్పందన ఆఫీసులో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నల్లగుట్ట పల్లె, చిట్లూరు, బండపల్లె రైతులకు 10,000 విలుపచేసే నవ ధాన్యం కిట్లు, కళ్ళం పట్టలు, డ్రమ్ములు ఎల్లో ప్లేట్స్ లింగా కర్షక బుట్టలు మొత్తము ఒకక్క రైతుకు 10,000-రుపా యలు విలువ చేసే కిట్లును రైతులకు ఇవ్వడము జరిగిందని రామాపురం మండల ప్రకృతి వ్యవసాయ యాంకర్ సూరం వెంకటరామిరెడ్డి తెలిపారు ఇప్పటికే 20 మంది రైతులకు కందులు ఉచితంగా ఇవ్వడము జరిగిందని కాషాయాలు పంపిణీ చేయడం వాడిని పిచికారి చేయడానికి పంపులు ఉచితంగా ఇవ్వడమ జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ కార్పొషన్ అధికారి జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి యశోదమ్మ, రైతులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా హరిత భారత్

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్‌లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ఉమ్మడి జిల్లా ఏజీఎం రమణయ్య, ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా హరిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి విద్యార్థులకు ఎన్విరాన్మెంట్ యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. పిల్లలందరూ మొక్కలు తీసుకొని వచ్చి నాటారు. అందరూ మొక్కలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. హరిత భారత్ యొక్క ముఖ్య ఉద్దేశం అందరి ఇళ్ళల్లో మొక్కలు పెంచుకోవడం, స్వచ్ఛందంగా మరియు నారు ఉత్పత్తికి మద్దతు ఇవ్వడం,అవగాహన శిబిరాలు నిర్వహించడం అన్నారు.ప్రజలందరూ శ్రద్ధతో మరియు విశాల హృదయంతో మన ప్రకృతి మాతృ సంరక్షణకు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష, అకాడమిక్ డీన్ వెంకటసుబ్బయ్య,సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి ,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: ఆరోగ్యమే మహాభాగ్యం అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పీలేరు మండలం బాలం వారిపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి లబ్ధిదారుల కు అందిన సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేశారు. వారి సమస్యలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు వైద్య సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకున్నారు. రాష్ట్ర టూరిజం కౌన్సిల్ మెంబర్ షాకీర్, వైఎస్ఆర్సిపి పీలేరు మండల అధ్యక్షులు దండు జగన్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్. వి. చలపతి, వైసిపి నాయకులు ఆనంద్, కంభం భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమ తదితరులు చక్కెర వ్యాధి పరీక్షలు, బిపి పరీక్షలు చేయించు కున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి, ఐకెపి ఎపిఎం లక్ష్మణ్ రెడ్డి, డిటి సుబ్రహ్మణ్యం, బాలంవారిపల్లి ఎం.ఎల్.హెచ్.పి నాగ ప్రణీత, ఆశ వర్కర్ అలివేలు, వెటర్నరీ డాక్టర్ హర్షిత, జి.ఎం.ఎస్.కె. ఆఫ్రిన్ ఇతర మండల స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు, వైయ స్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు చిన్న ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడమే నా లక్ష్యం : కే.కే.రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: జన్మనిచ్చిన సొంతూరి రుణం తీర్చుకోవాలనే లక్ష్యంతో పెద్ద కారంపల్లి పంచాయతీ అభివృద్ధికి తన వంతు సహాయంగా నిరంతర సేవా కార్యక్రమాలకు పెద్దకరంపల్లి వాస్తవ్యులు, యు.ఎస్.ఎ కేకే రెడ్డి (కృష్ణకుమార్ రెడ్డి) శ్రీకారం చుడుతున్నారు. అందులో భాగంగానే శుక్రవారం పెద్ద కారంపల్లి గ్రామపంచాయతీలోని ఆవసానిపల్లి అరుంధతి వాడలో తాగునీటి దాహార్తిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సొంత నిధులతో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసి గ్రామ ప్రజల సమక్షంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వీరబల్లి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిరీత్యా అమెరికాలో ఉన్నప్పటికీ పెద్ద కారంపల్లి పై ఉన్న మమకారం వెలకట్టలేనిది అన్నారు. పంచాయతీలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తన వంతు సహాయంగా సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో తమ తల్లిదండ్రుల పేర్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే గ్రామ ప్రజల అవసరాల మేరకు చేపట్టిన దేవాలయం నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఎంపీటీసీ బాబు సూచన మేరకు మునక్కాయలపల్లి అరుంధతి వాడలో కూడా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. పేద విద్యార్థులకు కూడా ఉన్నత విద్యను అభ్యసించేందుకు చేయూతను అందించడం జరుగుతుందన్నా రు. అనంతరం వీరబల్లి ఎంపీపీ రాజేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడు తూ సొంతూరి రుణం తీర్చుకునేందుకు కే.కే. రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షణీయ మన్నారు. ప్రతి సంవత్సరం పేదలకు బట్టలను పంపిణీ చేయడంతో పాటు గ్రామ ప్రజల అవసరాలను తీర్చేందుకు ఆయన చేస్తున్న కృషి హర్షించదగ్గ విషయం అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామ మహిళలు అవసాని శ్యామల, గంగాదేవి మాట్లాడుతూ అడిగిన వెంటనే కాదనకుండా తమ కాలనీకి పరిశుభ్రమైన తాగు నీటిని అందించి మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేసిన రామలక్ష్మమ్మ మరియు నారాయణరెడ్డి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాబు, నిర్వాహకులు మన్నూరు రామలక్ష్మమ్మ, మన్నూరు సుబ్బారెడ్డి,సుభో ద్ రెడ్డి, శివరామిరెడ్డి, క్షత్రియ సంఘం భాస్కర్ రాజు, సుబ్బరాయుడు, డాక్టర్ హెచ్ వి రాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు స్వగ్రామమైన రెడ్డివారి పల్లిలో రూ.33 లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణం కోసం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.అదేవిధంగా రూ.40 లక్షల రూపాయలతో జరుగుతున్న చెరువుకట్ట పనులను క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే పరిశీలిం చారు. రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన సవరం మునెయ్య అనారోగ్యం తో బాధపడుతున్న విషయాన్ని స్థానిక వైసిపి నాయకుల ద్వారా తెలుసుకుని మునెయ్య నివాసానికి వెళ్లి అప్యాయంగా పలకరించి మీకు నేనున్నాను, పార్టీ అండగా ఉంటుందని మీ ఆరోగ్యం కుదుట పడు తుంది భయపడవద్దు అని భరోసా ఇచ్చారు. అనంతరం పాత్రికేయుల తో మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇచ్చిన గడువులోగా పూర్తి చేయాలన్నారు.అబివృద్ధి పనులలో వేగం పెంచామన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకు మార్ రెడ్డి వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, పంచాయితీ రాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, ఎఇ ఎస్ఎం భాష, ఇరిగేషన్ డిఇఇ చంగల్ రాయులు, ఆర్డబ్ల్యూఎస్ డిఇఇ మహేశ్వర, ఎఇ వైవి.సుబ్రమణ్యం, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, కోడూరు ఉప సర్పంచ్ తోట శివసాయి, వైసిపి నాయకులు తొండం రాజేంద్ర, కొరముట్ల చంద్రశేఖర్, శ్రీకారం శివయ్య, సవరం మునీశ్వర, మస్తాన్ రాయల్, హరి, కాంట్రాక్టర్ శివారెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి పట్టుకొమ్మలు ప్రాథమిక ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలలో పని చేస్తున్న ప్రాథమిక ఉపాధ్యాయులని రాష్ట్ర పీఆర్‌టీయు క్రమశిక్షణా కమిటి కన్వీనర్, పీఆర్‌టీయు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కొండూరు శ్రీనివాస రాజు పేర్కొన్నారు. డైట్ అన్నమయ్య జిల్లా కళాశాల నందు నిర్వహించిన పీఆర్‌టీయు లక్కిరెడ్డిపల్లి మండల శాఖ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమశిక్షణను పాటించి వృత్తి ధర్మంలో పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దేవలంపల్లి ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నా రు. అనంతరం పీఆర్‌టీయు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పీఆర్‌టీయు లక్కిరెడ్డిపల్లి నూతన కార్యవర్గం: ఈ సందర్భంగా శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి మండల శాఖ నూతన కార్యం గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిఆర్‌టియు మండల శాఖ ఆధ్యక్షులుగా హెచ్.సి. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా రామ మోహన్, గౌరవాధ్యక్షులుగా రమణ, మండల వర్కింగ్ ప్రసిడెంట్‌గా వెంకటరమణ ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.చలపతి నాయుడు, యస్. ఆంజనేయులు, సి.హరినాథ రాజు, వెంకటయ్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరు సర్పంచికి భారత సైనిక్ కమాండింగ్ ఆఫీసర్ ప్రశంసలేఖ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు సర్పంచి హబీబ్‌బాషాకు భారత సైన్య కమండింగ్ ఆఫీసర్ ప్రశంస లేఖను స్థానిక పంచాయతీ కార్యాలయానికి చేరింది. కోవిడ్ సమయంలో ప్రజల ఆరోగ్యం కోసం విశేష సేవలు చేసినందుకు భారత సైన్యం 12వ అరేంజ్మెంట్ కమాం డింగ్ ఆఫీసర్ కర్నాల్ మనీష్ కోహ్లీ ప్రసంశిస్తూ పీలేరు సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషాకు లేఖ పంపారు.మేజర్ పంచాయతీ పీలేరులో సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎంపికైన హబీబ్ కు ప్రజలకు కోవి డ్ ప్రబల కుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ పంచాయతీ ప్రతి వీధిలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం అభినందనీయ మని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసర్పంచులకు ఆదర్శంగా నిలిచారని లేఖలు కొనియాడారు.

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే టిడిపి ధ్యేయం

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రవేశ పెట్టిన మహాశక్తి ద్వారా రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా నిలదొక్కు కోవడమే టిడిపి ప్రధాన ధ్యేయమని రాజంపేట పార్లమెంటరీ నియోజ కవర్గ కార్యవర్గ కార్యదర్శి కుప్పం రవిచంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళల కోసం ఆడబిడ్డనిధి,తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత పథకం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి మంచినీరు, పూర్ టు రిచ్ పథకం ద్వారా ఐదేళ్ల లోపు పేదల ఆదాయం మరింత రెట్టింపు చేసేందుకు తెలుగుదేశం పార్టీ ప్రధానంగా కృషి చేస్తుందని అన్నారు. అనునిత్యం పీలేరు నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై, ప్రజాసేవకే అంకితమై ఏ సమస్య వచ్చినా ముందు ఉన్నానని భరోసా ఇస్తున్న ఏకైక వ్యక్తి తమ నేత రాజకీయ ఉద్దండుడు,ప్రజా సేవకుడు, జనం మెచ్చిన నేత నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డిని రానున్న సార్వత్రిక ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తపరిచారు.

త్యాగనికి ప్రతీక మొహారం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: త్యాగానికి, మత సామరస్యానికి మొహరం పండుగ నిలుస్తుందని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజ కవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. మొహారం పండుగ సందర్భంగా మత సామరస్యా నికి ప్రతీకగా నిలుస్తుంది. కుల,మతాలకు అతీతంగా ఘనంగా జరుపుకుం టారన్నారు. పట్టణాలలో గ్రామాల్లో కొలువుదీరే హస్సేన్, హుస్సేన్‌ల పేరిట వెలిసే సవార్లు (పీర్ల)ను భక్తిశ్రద్ధలతో కొలుస్తారన్నా రు. పీర్లను ముస్లింలతో పాటు హిందువులు కూడా నమ్మి కొలుస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటి నియోజకవర్గం ప్రజలం దరికీ మొహ రం(పీర్ల) పండుగ శుభాకాంక్షలను సుగవాసి ప్రసాద్‌బాబు తెలియజేశారు.

ఆశా కార్యకర్తలను వేధిస్తే ఉద్యమాలు చేపడతాం : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరిం చకుండా వేధిస్తే సహించం ఉద్యమాలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు మాదరాజు గంగాధర్ హెచ్చరించారు.శుక్రవారం ఎఐటియుసి కార్యాల యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు రూ.15 వేలరూ పాయలకు పెంచి ప్రభుత్వ సెలవులు, సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి తక్షణం మంజూరు చేయాలని కోరారు. తక్కువ వేతనాలు చెల్లించి ఎక్కువ వెట్టిచాకిరీ పనులు చేయించరాదన్నా రు. నాసిరకం సెల్ ఫోన్లు పని చేయక ఆశా కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు,వారికి వెంటనే 4 జి సపోర్ట్ చేసే నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.10 లక్షల రూపాయలు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు.ఎన్.హెచ్.ఎం నిబంధనల ప్రకారం 1000 నుండి 1200 జనాభా కు ఒక ఆశా కార్యకర్తను నియమించాలని డిమాండ్ చేశారు.

కలెక్టర్‌ను కలిసిన కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో బిసిలకు ప్రత్యేక గుర్తింపు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చారని కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మండేపూడి పురుషోత్తం తెలిపారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ను కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మండేపూడి పురుషోత్తం మర్యాదపూర్వకంగా కలిసి కుమ్మరుల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ జిల్లా సంక్షేమ కమిటీ సభ్యుల నియామక పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందించామన్నారు. కుమ్మరుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప, ఈడి బిసి కార్పొరేషన్ సిబ్బంది, హెచ్ డబ్ల్యు ఓ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ జిల్లా సంక్షేమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ సర్కారులో మహిళలకు రక్షణ కరువు:సీపీఐ, ప్రజా సంఘాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : భారత దేశంలో మహిళలకు బీజేపీ సర్కారులో రక్షణ కరువైందని, తన మాన ప్రాణాలు కాపాడుకోలేక, గాల్లో ప్రాణాలు వదిలేస్తుందని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పోరుమామిళ్ళ మండల కార్యదర్శి రవికుమార్, ప్రజాసంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపజిల్లా పోరు మామిళ్ళ పట్టణంలో మణిపూర్ ఘటన పై కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మొదట స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గరకొవ్వొత్తులతో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మణిపూర్ లో మతోన్మాద శక్తులు చెలరేగి అమాయక మహిళలను వివస్త్రణ చేసినడిరోడ్డుపై ఉరేగించి మాన ప్రాణాలు తీసి, ప్రజలను విచ క్షణ రహితంగా కొట్టి ప్రాణాలు తీశారన్నారు.హిందుత్వ మేతీలు ఒక రెండు వేల మంది కుకీ గ్రామం పై పడ్డారు. ఇళ్లను తగల బెట్టారు, మగాళ్లను చంపేశారన్నారు. పోలీసు లకు విషయం తెలిపి అడవాళ్ళను కాపాడుదాం అని వ్యాన్ లో ఎక్కిం చుకొని స్టేషన్ కు తరలిస్తే వారిని చిక్కినట్లే చిక్కించుకొని చంపార న్నారు.ముగ్గురిని బలవంతంగా వివ స్త్రను చేశారు. రెండు కిలోమీటర్లు నగ్నంగా పట్టపగలు నడిపించుకుం టూ సభ్యసమాజం తలదించుకు నేలా చేశారన్నారు.ముమ్మాటికీ ఇవి మతత్వ గొడవలే,తెగల మధ్య గొడవలు అయితే చర్చీ లను ఎందుకు తగల బెడుతున్నారు, పాస్టర్ లను ఎందుకు వెతికి వెతికి చంపుతున్నారని ప్రశ్నించారు.మోడీ బాధ ఒక్కటే,ఈ గొడవల్లో అక్కడ ఉన్న ముస్లింలను కూడా లాగి, వారికి కూడా ఈ గతి పట్టించ లేక పోతున్నానే అని అన్నారు. గోధ్రా నరమేధం రెండు వారాల్లో ఆగిపో యింది. మణిపూర్ ఆరు నెలలు తరువాత కూడా మండుతూనే ఉందన్నారు.ఈ దేశాన్నీ వల్లకాడు చేయడమే ఆర్ ఎస్ ఎస్,బీజేపీ అంతిమ లక్ష్యమన్నారు.ఇంతవరకు ఈ ఘర్షణలు, మహిళల వివస్త్రణ, అత్యాచారం, హత్యలు ప్రధాని మోడీ కి కనిపించలేదా?వినిపిం చలేదా? అని ప్రశ్నించారు. మతోన్మా ద శక్తుల ను పెంచి పోషిస్తున్నది బీజేపీ సర్కారే అన్నారు.2024 లో బీజేపీ గెలిస్తే ఇంతకు మించి మరె న్నో ఘోరాలు చూడాల్సి వస్తుంద న్నారు.ఈశాన్య రాష్ట్రాలు భూతల స్వర్గాలు వాటిని భూతల నరక కూపాల్లా మార్చారని మండిపడ్డారు. ఇంకా జనాలుశవాలు కాక ముందే నోరు విప్పి కనీసం పిల్లలైన కాపాడేవిదంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రజా సంఘాలు నాయకులు కేశవ ఫిరోజ్, సఫా, వెంకటేశ్వర్లు, చాంద్ భాష, రమేష్, చెన్నయ్య, శ్రీనివాసులు, విశ్వాసము, గురమ్మా, ప్రసాద్, నరసింహులు, వంశీ, నాయాబ్, ఓబులేసు,అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మ సంస్థాపనకై ప్రాణత్యాగం చేసిన ప్రవక్త మనవళ్ళ వీరగాధె మొహర్రం

రాజంపేట టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ధర్మ సంస్థాపనకై ప్రాణత్యాగం చేసిన ప్రవక్త మనవళ్ళ వీరగాధె మొహర్రం అని రాజంపేట టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు అన్నారు. ఒంటిమిట్ట మండలంలోని మంటపంపల్లె గ్రామంలోని అచ్చంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన పీర్ల పండుగకు ఆ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ముస్లిం సోదరులు, ఉన్నం కిరణ్‌కుమార్ ఆహ్వానం మేరకు పీర్ల చావిడిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు, ముస్లింలు మతసామరస్యానికి ప్రతీక అని ఇది అందరూ చేసుకునే పండుగ అన్నారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం మొదటి నెల మోహర్రం పవిత్ర మాసం. ఈ నెలలోనే ధర్మానికి అధర్మానికి రాచరికానికి ప్రజాస్వామ్యానికి మధ్య జరిగిన యుద్ధ గాధ మోహర్రం.ధర్మసంస్థాపన కై ప్రాణాలను త్యాగం చేసిన మహా ప్రవక్త ముహమ్మద్ స.ఆ.స వారి మనవళ్ల వీర గాధను మోహర్రం నెల ప్రారంభం నుండి ముస్లిం సోదరులు స్మరించుకుంటు ఆవేదనను వ్యక్తం చేసే పండుగను మోహర్రం పండుగ అంటారు.హిందువులు,ముస్లింలు కలిసి చేసుకునే ఈ పండుగను పీర్ల పండుగ అంటారు.ఈ పండుగను ఆంగ్ల క్యాలెండర్ ప్రకారం మే నెల 29 వ తేదీ శనివారం భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని ప్రభుత్వ ఖాజీ హాజీ సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారీ తెలిపారు.మోహర్రం నెల పదవ రోజున ప్రవక్త వారి రెండవ మనవడైన హాజరత్ ఇమాం హుసన్ తన 72 కుటుంబీకులతో కర్బలా యుద్ధంలో ప్రాణత్యాగం చేసి ధర్మాన్ని సంరక్షించించారని ముస్లిం సోదరుల విశ్వాసం. ఈ రోజున ముస్లిం సోదరులు ఉపవాసం వుంటారు.అనాధాలైన పిల్లలకు ఆభయమిస్తారు. తమ కుటుంబీకులకు పరమాన్నభోజనాలు అందిస్తారు. వీరగాధను స్మరించుకుంటారని తెలియజేశారు.కొందరు హాజరత్ హసన్,హుసేన్ ల జ్ఞాపకార్థం పీర్ల ను ఏర్పాటు చేసి పది రోజులు పీర్ల మకాన్ లో ఉంచి పూజలు చేస్తారు.పదవ రోజు వూరేగింపుతో నిమజ్జనం చేస్తారు. భక్తాదులు భక్తి శ్రద్ధలతో పీర్లను పూజించడమే కాకా మ్రొక్కులు మొక్కుకోవడం,చెల్లించడం జరుగుతుంది.మతాలకు,కులాలకు అతీతంగా చేసుకునే ఈ పండుగను ముస్లింలు లేని ప్రాంతంలో హిందు సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుతుంటారు.ఈ మాసమంతా వీరగాధను ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ముస్లిం సోదరులు స్మరించుకుంటారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టీడీపీ యువ నాయకుడు ఉన్నం కిరణ్‌కుమార్, అచ్చంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనే లక్ష్యంగా పోరాడాలి

- విద్యుత్ శాఖ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తమ న్యాయమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా పోరాడాలని విద్యుత్ శాఖ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. విద్యుత్ యాజమాన్యం సమస్యలను పరిష్కరించాలంటూ ఏపీ స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు చిత్తూరు మార్గంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఉద్యోగులు రెండో రోజు నిరసన చేపట్టారు. శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి విద్యుత్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, రాష్ట్ర ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శిలు వెంటనే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుత మార్గంలో దశల వారీ ఆందోళనా కార్యక్రమాలను చేపట్టామన్నారు. ప్రతిరోజు నిరసన ప్రదర్శనలు ఉంటాయన్నారు. డివిజన్ పరిధిలోని ప్రతి విద్యుత్ కార్మికుడు ఈ నిరసనలో పాల్గొని విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాయచోటి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బాలునాయక్, వై.నాగరాజు, కోకన్వీనర్ నరసింహులునాయక్, విద్యుత్ శాఖ ఏఈలు, జూనియర్ ఇంజనీర్లు, జేఏసీ సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని పీడీకి వినతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు శ్రీ శిశు సంక్షేమ శాఖ పిడి ధనలక్ష్మిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఏపీ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అనుబంధ సంఘం అన్నమయ్య జిల్లా ప్రతినిధులు నాగేశ్వరి, సరోజనమ్మ, రామ తులసి, భారతి, అనురాధ, రాణి కుమారి, ఇందిరా స్వర్ణకుమారి, రేణుక, ప్రమీల, శ్రావణి, ధనలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నుండి ఎఫ్ ఆర్ ఎస్ ఫేస్ రికగ్నేషన్ సిస్టంలో వర్కర్స్ కు హెల్పర్స్ కు ఐడెంటిఫికేషన్ ప్రభుత్వం ఇచ్చిన మొబైల్‌లో పనిచేయలేదని పై అధికారులు తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్స్ పనిచేయడం లేదు కానీ పై అధికారులు గంట గంటకు మెసేజ్లు పెట్టి రెండు తేదీ నుండి గర్భవతులకు బాలింతలకు టేక్ హెూమ్ రేషన్ ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. కొత్త మొబైల్ లో రిజిస్ట్రేషన్ కావడం లేదు మరి ఈ విధముగా ఉంటే మొబైలు ఈవిధముగా ఉంటే ఏ సంబంధిత అధికారులు పునరాలోచించి వర్కర్స్ కి హెల్పర్ కి పని అప్ప చెప్పేటప్పుడు పూర్తిస్థాయిలో మొబైల్స్ పనిచేసే విధంగా ఉంచాలని కోరారు. మొబైల్ సంబంధించిన వారితో మొబైల్స్ అన్ని పనిచేసే విధంగా చేయించాలని మరి ఈ పనులన్నీ చేయాలంటే వర్కర్స్ కు హెల్పర్స్ కు వేతనాలు పెంచాలి చేయాలంటే కనీస వేతనం 26,000 రూపాయలు వేతనం ఇవ్వాలని అంతవరకు తెలంగాణ మాదిరిగా తక్షణమే వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు. లేని పక్షంలో ఈ పనులన్నీ చేయటం కుదరదు వినతి పత్రంలో తెలియడం మరియు 2017 నుంచి టీఏడీఏలు గవర్నమెంట్ ద్వారా ఇంతవరకు చెల్లించలేదని పదేపదే సమావేశాలకు వెళ్లడం చాలా కష్టతరంగా ఉంది తక్షణమే సంబంధిత అధికారులు వేతనాలు పెంచుతూ పై సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలి

- చెట్లు నాటే కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ, జేసి

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని, దానిని బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు.శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం, దిగువ అబ్బవరం గ్రామపంచాయతీ, నక్కలవాండ్లపల్లి సమీపంలో డీస్ట్రిక్ స్పోర్ట్స్ స్టేడియం (క్రికెట్ స్టేడియం) వద్ద "ఐఏఎస్‌ఓడబ్ల్యుఏ"ఆధ్వర్యంలో క్రికెట్ స్టేడియం చుట్టూ మరియు స్టేడియం రోడ్డు కిరువైపులా చెట్లు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జిల్లా ఎస్పీ గంగాధర్ రావు, జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా కలెక్టర్ సతీమణి స్నేహా, జిల్లా ఎస్పీ సతీమణి పద్మజా, జేసి అమ్మ ఖుష్నుమా బేగం, కమిషనర్ సతీమణి లావణ్య, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాషా, సర్పంచ్ మమత హాజరై మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణలో బాగంగా పచ్చదనం పెంపుదలకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలను విరివిగా నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మన చుట్టూ ఉన్న ప్రదేశాలు పచ్చదనంతో నిండి ఉన్నట్లయితే వాయు కాలుష్యం కాకుండా మొక్కలు తోడ్పడతాయని, స్వచ్ఛమైన ప్రాణవాయువు అందిస్తాయన్నారు. ఇప్పుడు మనం నాటిన మొక్కలు భావితరాలకు ఫలాలను అందిస్తాయన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. జిల్లా ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కనీసం రెండు మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని, అప్పుడే పచ్చదనాన్ని పెంచుకోవచ్చని అన్నారు. మొక్కల పెంపకాన్ని ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. పచ్చదనం పెరిగినప్పుడే గాలిలో ఆక్సిజన్ పెరగడంతో పాటు వాయు కాలుష్యం తగ్గుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డిఓ రంగస్వామి, మునిసిపల్ కమిషనర్ గంగప్రసాద్, డ్వామా పిడి మద్దిలేటి, డిఈఓ పురుషోత్తం, ఏపీఐఐసి డైరెక్టర్ శ్రీనివాస్ లు రెడ్డి, తహసిల్దార్ హేమంతకుమార్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అట్లూరు : ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. శుక్రవారం అట్లూరు మండలంలోని కమలకూరు గ్రామంలో మండల సచివాలయాల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులకు నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం ఆ గ్రామస్తులు అసైన్‌మెంట్ కమిటీ భూములకు సంబందించి మా గ్రామస్తులకే కేటాయించాలని ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ అందూరి రామకృష్ణారెడ్డి, గంగిరెడ్డి, సుబ్బారెడ్డి, పశుసంవర్ధకశాఖ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, మండల రెండవ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, మండల నాయకుడు రెడ్డయ్య, బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు, ఎంపీడీవో సుజాతమ్మ, తాహసీల్దార్ శ్రీవాణి, హౌసింగ్ ఏఈ సత్యబాబు, ఎలక్ట్రికల్ ఏఈ విజయ్‌కుమార్, ఏపీఎం సురేష్‌బాబు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సీమ ప్రాజెక్టుల పనులు ఆపేసిన జగన్ రాయలసీమ ద్రోహి:టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులను రద్దుచేసి రాయలసీమ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీరని ద్రోహం చేశాడని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం టిడిపి ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి జగన్ చేసినంత అన్యాయం ఏ ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్ట దిగిపోయి 60 మంది జల సమాధి అయ్యారన్నారు వెంటనే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్నమయ్య ప్రాజెక్ట ప్రాంతానికి వెళ్లి మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారికి టిడిపి పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని సాటి ఉన్నామన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 25, కర్నూలు జిల్లాలో 9, కడపలో 14, అనంతపురంలో 28, ప్రాజెక్టులతో పాటు మరో 16 చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల్ని క్లోజ్ చేసిన జగన్ రాయలసీమ ద్రోహి కాదా అని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 198 ప్రాజెక్టుని క్లోజ్ చేస్తే వాటిలో 102 ప్రాజెక్టులు రాయలసీమలోనే ఉన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై 2014-19 మధ్య 68.293 కోట్లు ఖర్చు చేస్తే, జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో 22.165 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందన్నారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 62 సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి వాటిలో 24 ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు.రాయలసీమలోని ప్రాజెక్టులపై టిడిపి ప్రభుత్వం అయిదేళ్లలో 12.441 కోట్లు ఖర్చు చేస్తే, జగన్ ప్రభుత్వం ఖర్చు చేసింది 2.011 కోట్లే,టిడిపి పట్టిసీమ ప్రాజెక్ట్ ను చేపట్టినప్పుడు వైకాపా నాయకులు ఎగతాళి చేశారన్నారు.దాన్ని పూర్తి చేసి కృష్ణా డెల్టా కు గోదావరి నీళ్లు ఇచ్చి శ్రీశైలంలో 120 టీఎంసీల నీటిని ఆదాచేసి రాయలసీమ కు అందజేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. గుత్తేదారులకు బిల్లులు చెల్లించకుండా, సాగునీటి ప్రాజెక్టుల పనులు నిలిపివేసి జగన్ తనకు కావలసిన గుత్తేదారులకు మాత్రం 1,500 కోట్లు చెల్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సలహాదారులకు జీతభత్యాల రూపంలో మరో 1000 కోట్లు దోచిపెడుతున్నారని నిప్పులు చెరిగారు.అలాంటి దుబారా ఖర్చులను ఆపేస్తే ఆ డబ్బుతో రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయవచ్చన్నారు.జగన్ రెడ్డి క్లోజ్ చేసిన ప్రాజెక్టులు అన్నింటినీ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పూర్తిచేస్తారన్నారు.ఈ సమావేశంలో టిడిపి బిసి రాష్ట్ర నాయకులు కమతం నాగరాజు, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పులెల రమేష్ బాబు,మండల అధ్యక్షులు కొమ్మా శివ తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

- సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ గిరీషా పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ గిరీషా పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలుపై (ఎస్సీ, ఎస్టీ పిసిఆర్, పిఓఏ, యాక్ట్) జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశాన్ని శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమీక్షకి జిల్లా ఎస్పీ గంగాధర్ రావు, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డీఓలు రంగస్వామి, మురళిలు, రామకృష్ణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పోలీస్, రెవెన్యూ, సాంఘీక సంక్షేమం, ప్రాసిక్యూషన్ ప్రధాన విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదు అయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా అధికారుల దృష్టికి తీసుకురావాలని డివిఎంసి కమిటీ సభ్యులను సూచించారు. అన్యాయం జరిగిన వారి పక్కన జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందన్నారు. 01-04-2023 తేదీ నుంచి 30-06-2023 తేదీ వరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి మొత్తం 17 కేసుల్లో... 09 కేసులకు సంబంధించి 6 లక్షల 87 వేల 500 వందల రూపాయలు అమౌంట్ శాంక్షన్ కావడం జరిగింది అన్నారు. చార్జ్ సీట్ ఎఫ్ఐఆర్ స్టేజిలో 6 కేసులకు సంబంధించి 6 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా పోలీసులతోపాటు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. కేసులలో ఎప్పటి కప్పుడు ఛార్జిషీట్ దాఖలు చేయడంతో పాటు నిర్ణీత సమయంలోగా కేసులను పూర్తిచేయాలని అన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చూడాలని అన్నారు. అందులో భాగంగా డీవీఎంసీ సభ్యులు లలితమ్మ పిల్లల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అవగాహన పెంపొందించడానికి మరియు పిల్లల బాల్యాన్ని రక్షించడానికి మాతో చేరండి వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమీక్షలో సాంఘిక సంక్షేమ శాఖ మరియు సాధికారికత జిల్లా అధికారి జాకీర్ హుస్సేన్, డీఎస్పీలు, ఎస్సీ, ఎస్టీ జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.1.37కోట్ల ఖర్చుతో 1368 మంది ఎస్సీ రైతులకు విత్తనాల సరఫరా

- జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో రూ.1.37కోట్ల ఖర్చుతో 1368 మంది ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ రైతులకు విత్తనాలను సరఫరా చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాలులో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన పథకం క్రింద అన్నమయ్య జిల్లాలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న షెడ్యూల్ కులమునకు చెందిన రైతులకు విత్తనముల కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎస్సి మాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సాధికార సంస్థ వారు జిల్లావ్యాప్తంగా గ్రామా లలో సేంద్రీయ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 1368 మంది షెడ్యూల్ కులముల రైతులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ మేరకు నేడు రూ.1.37 కోట్ల ఖర్చుతో షెడ్యూల్ కులముల రైతులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు విలువ చేసే వివిధ విత్తనాల కిట్లును రాయితీతో సరఫరా చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్సి మాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఎస్సీ కార్పొరేషన్ నిధులతో రాష్ట్ర విత్తనాల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ఎస్సీ రైతులకు విత్తనాలు, పిఎండిఎస్ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్క ఎస్సీ రైతుకు రూ.7,630 విలువ కలిగిన ఇతర అవస రమైన వ్యవసాయ ఉపకరణాలు, ఫెరామిన్ ట్రాప్స్ మరియు లూర్స్, ఎల్లో స్టికీ ప్లేట్స్, టార్పాలిన్స్, డ్రమ్ములు మొదలగునవి కూడా త్వరలో పంపిణీ చేయుటకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జేసీ, ఎస్సి మాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు రైతులకు విత్తనాల కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం యశోదమ్మ, షెడ్యూల్ కులాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

దుష్టచతుష్టయ పార్టీలను తరిమి కొట్టాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్రనికి చేందిన మూడు ప్రాంతీయ పార్టీలైన వైకాపా,టిడిపి, జనసేనపార్టీలను తరిమి తరిమి కొట్టాలని ఏపీసీసీ మీడియా చేర్మెన్ తులసిరెడ్డి పిలుపునిచ్చారు. వేంపల్లిలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైకాపా, టిడిపి, జనసేన ఈ మూడు పార్టీలకు బిజెపి అంటే భయం పడుతుందన్నారు. రాష్ట్రానికి నెంబర్1 ద్రోహి బిజెపి. ప్రత్యేక హెూదా కు పంగనామాలు పెట్టింది. ప్రత్యేక ప్యాకేజీకి తిలోదకాలిచ్చింది. కడప స్టీల్ ప్లాంటుకు కేంద్రం స్వస్తి పలికింది. దుగరాజపట్నం ఓడరేవు సాధ్యం కాదని తేల్చిందన్నారు. విభజన చట్టం లోని అనేక అంశాలు ఇప్పటికి అమలుకాలేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటును అమ్మకానికి పెట్టినా బిజెపిని ప్రశ్నించే దమ్ముపై ప్రాంతీయ పార్టీల కు లేదన్నారు. మణిపూర్‌లో మానవ ఇతిహాసంలోనే అత్యంత క్రూరమైన మారణ హింసా కాండ జరుగుతోంది.దన్నారు. ఇందుకు నిరసనగా కాంగ్రెస్, ఇండియా కూటమిలోని పార్టీలు లోక్ సభలో అవిశ్వాసం పెడితే వైకాపా, టిడిపిలు బిజెపికి మద్దతు ఇవ్వడం శోచనీయం. దుర్మార్గంమన్నారు. ప్రశ్నించే దానికే పార్టీని పెట్టినాను అంటున్న పవన్ మణిపూర్ విషయంలో బిజెపిని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఇప్పటికైనా రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో దుష్ట చతుష్టయ ప్రాంతీయ పార్టీలైన బిజెపి,వైకాపా,టిడిపి, జనసేన పార్టీలను ఓడించి రాష్ట్ర పొలిమేరల నుండి తరిమి కొట్టి కాంగ్రెస్ ను గెలిపిస్తే తప్ప రాష్ట్రం బాగుపడదని తులసి రెడ్డి అభిప్రాయపడ్డారు.

ముగిసిన ఈడిగపల్లె పేర్ల అగ్నిగుండం

విశాలాంధ్ర - వీరబల్లి : మండలంలోని వీరబల్లి ఈడిగ పల్లెలో గురువారం జరిగిన పీర్ల అగ్నిగుండ కార్యక్రమం ఎంతో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డి రాజంపేట నియోజకవర్గం వైసీపీ నాయకులు గాలివీటి విజయసాగర్రెడ్డి (మదన్ రెడ్డి)లు పాల్గొనడం జరిగింది. వారు ఈ కార్యక్రమంలో భాగంగా పీర్ల చావిడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీర్ల పండుగ కార్యనిర్వాహకులు వారిని శాలువాలు కప్పి సన్మానించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ పీర్ల పండగ మత సామరస్యానికి ప్రతీక అన్నారు. హిందూ ముస్లింలు కలిసి జరుపుకునే ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని వారు కోరారు మండలంలోని ప్రజలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుటకు ముందుకొచ్చిన యువతి యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాక యువత కోసం తాము ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఎవరు పిలిచినా పలుకుతామన్నారు.మండల ప్రజలే కాకుండా నియోజక వర్గ ప్రజలు ఎప్పుడు ఎవసరం వచ్చినా తమ ఇంటి తలుపులు ఎప్పుడూ తెరుచే ఉంటాయన్నారు. ముఖ్యంగా యువత అన్నింటిలో ముందు ఉండాలని వారికోసం ఏమైనా చేయడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమాలను అందరూ ప్రశాంతంగా సోదర భావంతో ఆనందంగా జరుపుకోవాలని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు ఇవ్వకుండా నిర్వహించి మండలానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొహరం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిబి పేషంట్స్‌కి పోషకాహారం కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : కోనంపేట పిహెచ్‌సి నందు డాక్టర్ సిద్దయ్య, డాక్టర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో శుక్రవారం టిబి పేషంట్స్‌కి పోషకాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి టిబి పేషంట్స్ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ రవికుమార్, స్టాఫ్ నర్స్‌లు, టిబి పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు మృతి

పలువురు పాత్రికేయులు, అధికారులు సంతాపం

విశాలాంధ్ర-బద్వేల్ :బద్వేల్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రామయ్య (47) గురువారం తెల్లవారుజామున ఇంట్లోనే బాత్రూమ్‌కు వెళ్లి వచ్చాక గుండెపోటుకు గురై మృతి చెందినట్లు వారి కుటుంబీకులు తెలిపారు. రామయ్య వివిధ పత్రికల్లో సుమారు 25 సంవత్సరాల పాటు పనిచేసి పత్రికారంగానికి ఎనలేని సేవలందించారని రామయ్య మృతి చెందడం బాధాకరమని బద్వేల్ పట్టణానికి చెందిన పలువురు పాత్రికేయులు, రాజకీయులు ఆయన మృత దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యుజే నాయకులు వెంకటేష్, రమణ, సుదర్శన్‌రెడ్డి, సురేష్‌బాబు, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, రఘురామిరెడ్డి, అట్లూరు విలేకరుల సంఘం అధ్యక్షుడు మునెయ్య, నాగిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధి గ్రాస్థులకు మంచి పోషకహారం అందిందాలి

విశాలాంధ్ర-పీలేరు: టీబీ వ్యాధి గ్రాస్థులుకు మంచి పోషకహారం అందిందాలనిపీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.చంద్రశేఖర్ అన్నారు. డాక్టర్ మాట్లాడుతూ సిబ్బంది చే ఏడు మంది టీబీ వ్యాధి గ్రాస్తులుకు ఐదవ విడత పోషకహార పంపిణి చేయడం జరిగిందని అన్నారు..టీబీ వ్యాధి గ్రాస్థులుకు మంచి పోషకహారం అందివ్వడం వలన వారు తొందరగా కోలుకుంటారని, ఇదిరోగి కీ మరియు సమాజానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. సమాజం లొ ప్రతి ఒక్కరూ తమ భాద్యత గా ఓక టీబీ వ్యాధి గ్రాస్తుడు ను దత్తత తీసుకొని పోషకహారం అందించే విధంగా సహకరించగలరు అని అన్నారు. టీబీ వ్యాధి గ్రాస్థులకు రెండవ విడత పోషకహారం వితరణ చేసిన దాతల వివరాలు 1. డాక్టర్.కరీముల్లా 2. డాక్టర్ .అరుణ, 3 లావణ్య, ఆఫీస్ సూపరింటెండెంట్,4. గ్రేస్ వివేకావతి సీనియర్ సహాయకులు 5.వసంత ఫార్మసీస్టు ,6. కీర్తన బయో మెడికల్ ఇంజనీర్,7. షాహినా స్టాఫ్ నర్స్.ఈ కార్యక్రమం లొ డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ పీలేరు టిబి యూనిట్ వైద్యాధికారి, టీబీ సూపెర్వైసోర్స్ పవన్ కుమార్ ,మోహన్ పాల్గొన్నారు.

రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాబోవు ఎన్నికలలో మాదిగలకు 15 అసెంబ్లీ 2 ఎంపీ స్థానాలను కేటాయించిన పార్టీకే మా పూర్తి మద్దతు ఉంటుందని తమకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం పార్టీలకు ఎంతైనా ఉందని ఎ.పి.ఎమ్.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు అన్నారు. ఎ పి ఎమ్మార్పీఎస్ యువజన విభాగపు నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని మాదిగలను చైతన్య పరుస్తూ, వారి ఎదుగుదలకు అభ్యున్నతికి అనునిత్యం పోరాటం చేస్తూ ముందుకు సాగాలని నూతన కార్యవర్గానికి సూచించారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసము సుమారు 29 సంవత్సరాలుగా ఎస్సీ లో గుర్తింపు ఉన్న 59 కులాల జనాభా దా మా షా ప్రకారం సమన్యాయం, సమాన వాటా కోసం చేసిన పోరాటంలో 15 మంది మాదిగలు ప్రాణత్యాగం చేశారని గుర్తుంచుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగి మాదిగలు అందరూ విద్యా ఉద్యోగం తో పాటు ఆర్థికంగా ఎదిగే వరకు మనమందరం పోరాడాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో మాదిగలకు సమాన వాటాలు కల్పించాలన్నారు.రానున్న రోజుల్లో మాదిగల అభ్యున్నతకై రాష్ట్రంలో ఉన్న 37 లక్షల మంది మాదిగల తో కలసి మా సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేవరకు ఉద్యమిస్తామన్నారు.